నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 1-5-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 239 పేజీలు:4 వెల: రూ.1/-

99వ ఏట సిఎం సహాయనిధికి బామ్మ విరాళం

నారాయణపేట,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌ను తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే. ఈ వైరస్‌ను అంతం చేసేందుకు డాక్టర్లు, నర్సులు, పోలీసులు, పారిశుద్ధ్య కార్మికులు ముందుండి పోరాడుతున్నారు. కరోనా సహాయక చర్యలకు ప్రభుత్వానికి పలువురు విరాళాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. మరికల్ మండల కేంద్రానికి చెందిన వేముల శేషమ్మ తన 99వ పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళం ఇచ్చారు. మరికల్ తహసీల్దార్‌కు రూ. 9,999లను అందజేశారు శేషమ్మ. ఈ సందర్భంగా శేషమ్మను తహసీల్దార్‌తో పాటు పలువురు అభినందించారు.

మహారాష్ట్రలో రాజకీయ కల్లోలం

మరోవైపు వెన్నాడుతున్న కరోనా సంక్షోభం
ప్రధాని మోడీకి ఫోన్ చేసిన ఉద్ధవ్ ఠాక్రే
ఎమ్మెల్సీగా నామినేషన్ కోసం గవర్నర్ నిర్ణయంపై ఉత్కంఠ

ముంబై,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలో ఓ వైపు కరోనా, మరోవైపు ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేకు పదవీ గండం వ్యవహారం కలకలం రేపుతోంది. కరోనా కట్టడి కాకపోవడంతో అక్కడ భారీగా కేసులు నమోదవుతున్నాయి. ఇకపోతే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఉద్ధవ్ ఠాక్రే ఏ సభలోనూ సభ్యుడు కాదు. ఆయన సిఎం ప్రమాణం చేసి ఆరునెలల కాలం ముగుస్తోంది. పదవీకాలం ముంచుకొస్తున్న తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయాన్ని కోరారు. ప్రస్తుతం ఉన్న కరోనా క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం తలెత్తకుండా జోక్యం చేసుకోవాలని ఠాక్రే మోదీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం రాత్రి ఫోన్లో మాట్లాడారు. తనను శాసనమండలికి నామినేట్ చేస్తూ మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ పరిశీలించేలా చూడాలని విన్నివించారు. ప్రస్తుత సంకట కాలంలో రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం సరైనది కాదని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. కాగా గత ఏడాది నవంబర్ 28న మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి ఆయన ఏ సభకూ ఎన్నిక కాలేదు. మే 28తో ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టి... ఆరు నెలల సమయం ముగియనుంది. ఈ నేపథ్యంలో మండలికి ఎన్నిక కాకపోతే పదవి ఊడిపోవడం ఖాయం. మరోవైపు కరోనా వైరస్ కారణంగా రాష్ట్ర లో జరగాల్సిన ఎమ్మెల్సీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇక గవర్నర్ కోటాలోనైనా ఉద్ధవ్‌ను మండలికి నామినేట్ చేయాలని మంత్రివర్గం తీర్మానించగా.. దీనిపై గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ ఇంత వరకు స్పందించలేదు. ఈ క్రమంలోనే రాష్ట్ర రాజకీయాల్లో జోక్యం చేసుకోవాలని ఠాక్రే ప్రధానిని కోరారు. మరోవైపు ఈ విషయంలో తమ ప్రమేయం ఏమీలేదని బీజేపీ శాసనసభా పక్షనేత దేవేంద్రఫడ్నవిస్ స్పష్టం చేశారు. ఠాక్రేను మండలికి పంపడంతో గవర్నర్ ఎందుకు ఆలస్యం చేస్తున్నారో తమకు తెలీదన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు ప్రతిపక్షంలోనే ఉంటామని పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో కరోనా వైరస్ కేసుల సంఖ్య విపరీతంగా పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గురువారం ఉదయం నాటికి కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య పదివేలకు దాటింది. మహారాష్ట్రలో అసలే పెరుగుతున్న కరోనా కేసులతో ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం సతమతమవుతుండగా..రాష్ట్రంలో రాజకీయ అస్థిరత సృష్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ఉద్ధవ్ బుధవారం రాత్రి హఠాత్తుగా ప్రధాని మోదీకి ఫోన్ చేయడం సంచలన విషయమైంది. దీనిపై మోదీ.. సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు చెబుతున్నారు. ఉద్ధవ్ ఠాక్రేని శాసన మండలికి నామినేట్ చేయాలని మంత్రివర్గం తీర్మానించి ఇందుకు సంబంధించి సిఫారసును గవర్నర్ కోష్యారీకి పంపింది. అయితే దీనిపై గవర్నర్ ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. అటు బుధవారం జరగవలసిన మంత్రివర్గ సమావేశం రద్దయింది. ఉద్ధవ్ ప్రస్తుతం లెజిస్లేటర్ కానందున కౌన్సిల్ కు మే 28 లోగా ఎన్నికలు జరగవలసి ఉంది. ఆలోగా ఇది జరగక పోతే ఆయన తన పదవిని కోల్పోవలసి వస్తుంది.

రిషీ మృతికి కెటిఆర్ సంతాపం

హైదరాబాద్,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): బాలీవుడ్ అగ్రనటుడు రిషీ కపూర్ హఠాన్మరణంతో యావత్ దేశం మూగబోయింది. ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి అలరించిన ఆయన ఈ రోజు మన మధ్య లేరనే వార్త ఎవరికి మింగుడుపడడం లేదు. రిషీ కపూర్ మరణ వార్తపై తెలంగాణ మంత్రి కేటీఆర్ తన ట్విట్టర్ ద్వారా స్పందించారు. రిషీ కపూర్ లేరనే వార్త వినడానికి చాలా షాకింగ్‌గా ఉంది. ఈ వారం, ఈ సంవత్సరం ఎంతో భయంకరంగా ఉంది. నిన్న ఇర్ఫాన్ ఖాన్, ఈ రోజు దిగ్గజ నటుడు రిషీ కపూర్ చనిపోయారు. మీమీ సినిమాలతో ఎప్పటికీ మా గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతారు. మీ ఆత్మకి శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను

రిషీ మృతికి కేంద్రమంత్రి జవదేకర్ సంతాపం

నటులు అమితాబ్,రజనీ తదితరుల నివాళి

న్యూఢిల్లీ,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): బాలీవుడ్ నటుడు రిషీ కపూర్ హఠాన్మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర సమాచార ప్రసార శాఖల మంత్రి ప్రకాశ్ జవదేకర్ చెప్పారు. రిషీ కపూర్ గొప్ప నటుడు మాత్రమే కాదని, చాలా మంచి మనిషి కూడా అని ఆయన పేర్కొన్నారు. రిషీ కపూర్ మరణం బాలీవుడ్‌కు తీరని లోటని అభిప్రాయపడ్డారు. రిషికపూర్ కుటుంబసభ్యులకు, స్నేహితులకు, అభిమానులకు తాను మనసారా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాని జవదేకర్ పేర్కొన్నారు. బాలీవుడ్ దిగ్గజ నటుడు రిషి కపూర్ మరణంతో పిరిశ్రమలో విషాద ఛాయలు నెలకొన్నాయి. 2018 నుండి క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన గురువారం ముంబైలోని హెచ్ఎన్ రిలయన్స్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మృతిని అమితాబ్ బచ్చన్ తన ట్వీట్ ద్వారా కన్ఫాం చేస్తూ ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు.

తాజాగా రజనీకాంత్ తన ట్విట్టర్ ద్వారా రిషీ కపూర్ మరణంపై స్పందించారు. గుండె పగిలినంత పని అయింది. నీ ఆత్మకి శాంతి చేకూరాలి నా ప్రియమైన స్నేహితుడా అని రజనీకాంత్ ట్వీట్‌లో తెలిపారు.

ఇదే వారంలో మరో ఇండియా సినిమా నటుడు మరణించడం బాధాకరం. ఒక అద్భుతమైన నటుడు, తరతరాలుగా భారీ అభిమానులని సంపాదించుకున్న ఆయన ఇలా మరణించడం బాధాకరం. అతని కుటుంబానికి, స్నేహితులకు , ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు నా సంతాపం తెలియజేస్తున్నాను అని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

భారతీయ చిత్రసీమలో మరో విషాదం

ఇర్ఫాన్ ఖాన్‌ను వెతుక్కుంటూ వెళ్లిన రిషీ కపూర్
ఒక్కరోజు తేడాలోనే ఇద్దరు మహానటులు మృతి

ముంబై,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): భారతీయ చిత్రపరిశ్రమను ఇద్దరు నటుల మరణం తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఒక్కరోజు తేడాలో ఇద్దరు మహానటులు కన్నుమూసిన తీరు కలచివేస్తోంది. ఇద్దరూ మహానటులే కాకుండా ఇద్దరూ క్యాన్సర్‌తోనే మరణించడం విషాదం. బుధవారం నటుడు ఇర్ఫాన్ ఖాన్ మరణించిన విషాదం నుంచి తఏరుకోక ముందే గురువారం నటుడు రిషీకపూర్ కూడా ఆయనను వెతుక్కుంటూ వెళ్లారు. బుధవారం బాలీవుడ్ స్టార్ హీరో ఇర్ఫాన్ ఖాన్ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన మరణం నుండి పూర్తిగా కోలుకోక ముందే బాలీవుడ్‌లో ఈ విషాదం చోటు చేసుకుంది. 2018లో రిషీకి క్యాన్సర్ బయటపడింది. అప్పటి నుంచి ఎక్కువ సమయం న్యూయార్క్‌లోనే ఉంటూ చికిత్స చేయించుకుంటున్నారు. గురువారం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడటంతో రిషి కపూర్‌ను కుటుంబ సభ్యులు ముంబైలోని హెచ్ఎన్ రిలయన్స్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆయన మృతికి సంబంధించిన విషయాన్ని అమితాబ్ బచ్చన్ తన ట్వీట్ లో తెలిపారు. ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు. 1970లలో సెన్సేషనల్ హిట్ చిత్రం బాబీతో హీరోగా సినీరంగ ప్రవేశం చేసిన రిషీ కపూర్ .. లెజెండరీ హీరో, డైరెక్టర్ రాజ్ కపూర్ రెండవ కుమారుడు.

1970లో మేరా నామ్ జోకర్ చిత్రంతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా పరిచయమైన రిషి కపూర్ ఈ చిత్రానికి గాను నేషనల్ అవార్డ్ అందుకున్నారు. ఇక 1973లో బాబీ అనే చిత్రంలో లీడ్ రోల్ పోషించిన ఆయన డింపుల్ కపాడియా సరసన నటించాడు. ఈ చిత్రానికి ఫిలింఫేర్ అవార్డ్ కూడా దక్కింది . 1973-2000 మధ్య 92 సినిమాలు చేశాడు. అందులో చాలా చిత్రాలు బాక్సాఫీస్ హిట్ కొట్టాయి. 41 చిత్రాలలో మల్టీ స్టారర్ కథానాయికుడిగా నటించారు ఇటీవల 102 నాటౌట్ అనే చిత్రంలో అమితాబ్‌తో కలిసి నటించారు. ఇందులో చిన్నపిల్లలా నటించి అలరించారు. చివరిగా ది బాడీ అనే చిత్రంలో నటించగా, శర్మాజీ నమ్‌కీన్ చిత్రం సెట్స్ పై ఉంది. మేరానామ్ జోకర్, బాబీ, జిందా దిల్, రాజా, అమర్ అక్బర్ ఆంటోనీ, సర్గమ్, పతిపత్నీఔర్ ఓ...,కర్జ్, కూలీ, దునియా, నగీనా, దూస్రా ఆద్మీ చిత్రాలు ఆయనకు ఎంతో పేరు తెచ్చాయి. రిషి కూపూర్ 1952 సెప్టెంబర్ 4న మహారాష్ట్రలో జన్మించారు. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అతనికి భార్య నీతూ సింగ్, పిల్లలు రిద్ధిమా కపూర్, రణ్‌బీర్ కపూర్ ఉన్నారు. ఇటీవలి కాలంలో రిషీ కపూర్ ఎక్కువగా సంచలన ట్వీట్స్‌తో వార్తలలోకి ఎక్కుతూ వచ్చారు. ముక్కు సూటిగా మాట్లాడే ఆయన ధోరణి చాలా మందికి నచ్చుతుంది. ఎన్నో అవార్డులని తన ఖాతాలో వేసుకున్న రిషి కపూర్ అభిమానుల ప్రేమని అంతకన్నా ఎక్కువగా పొందాడు. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఆయన ఏప్రిల్ 2 నుండి ఒక్క పోస్ట్ కూడా చేయలేదు. రిషి కపూర్ ఆకస్మిక మరణంతో బాలీవుడ్ సినీ పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది. అభిమానులు శోక సంద్రంలో మునిగారు. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని పలువురు ప్రముఖులు ప్రార్థిస్తున్నారు.

మేడేపై కరోనా పడగనీడ

సరికొత్త సవాళ్లు ఎదుర్కొంటున్న కార్మికవర్గం
లాక్‌డౌన్‌తో ప్రపంచదేశాల్లో కానరాని సందడి

న్యూఢిల్లీ,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. ఇప్పుడా రంగం కరోనా కారణంగా రోడ్డున పడింది. ఇది ఏ ఒక్క దేశ పరిస్తితో కాదు. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక రంగం రోడ్డున పడింది. కార్మికులు పనులు లేకుండా ఇంటికే పరిమితం కావడం బహుశా ఈ మేడే ప్రత్యేకతగా చెప్పుకోవాలి. మేడు ఉత్సవాలు ప్రప్రథమంగా బోసిపోతున్నాయి. ఎక్కడా ఉత్సవాలకు అవకావం లేకుండా పోయింది. కరోనా అనంతర చర్యల్లో ప్రథమ ప్రాధాన్యం కారమిక వర్గానిదే. మరోమారు వారు పూపనుకోకుంటే బతుకు చక్రం నడవదని ప్రభుత్వాలు గుర్తుంచుకోవాలి. ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. కరోనా కారణంగా పి÷-పుడు కొత్తగా ఉద్యోగాలు కూడా ఉంటాయో ఊడుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగస్తున్నారు. విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికులు నోట్లో మట్టి కొడుతున్నారు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టి ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. సర్వసంపదలు సృష్టించేది శ్రామిక వర్గం అన్నది గుర్తించడం లేదు. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలర్పించారు. 1886 మే 3వ తేదీన చికాగోలోని హే స్క్వేర్ వద్ద పోలీసు కాల్పుల్లో ఒక వైపు రక్తం చిందుతుంటే మరోవైపు ఆ రక్తంలో తడిచిన ఎర్రబట్టను తమ జెండాగా పైకెత్తి చూపారు. కార్మికవర్గ త్యాగం అంటే అని చాటిచెబుతూ, కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే కనీస పనిగంటు, కనీస వేతనాలు సాధించుకున్నారు. అయితే నేటికీ వాటిని అమలు చేయాల్సిన యాజమాన్యాలు ఇంకా తమ బానిస భావన నుంచి బయటపడడం లేదు. కార్మిక వర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో శ్రామికులు బానిసల వలే పని చేసేవారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించేవారు. కార్మికులు అమానుష శిక్షలకు గురౌతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు.

ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభమైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక

సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. ట్రేడ్ యూనియన్లు నిర్మించుకోవడం చట్ట విరుద్ధమని పాలకులు యూనియన్లను నిషేధించారు. అయినా ట్రేడ్ యూనియన్ల నిర్మాణం వేగంగా సాగింది. 1848లో కారల్‌మార్క్స్ 'కమ్యూనిస్టు ప్రణాళిక'లో 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి' అని పిలుపునిచ్చారు. 1871లో ఏర్పడిన మొదటి కార్మికవర్గ రాజ్యం ఫ్రాన్స్‌లో కార్మికవర్గ పోరాటాల ఫలితమే ప్యారిస్ కమ్యూన్. 1886 చికాగో కార్మికుల పోరాటం,1884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్ధమైన పని దినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటినుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. వారిలో చైతన్యం పెరిగింది. అనేక దేశాల్లో పెద్ద సంఖ్యలో సమ్మె పోరాటాలు సాగాయి. ఎన్నికలు, పార్లమెంటరీ రంగాల్లో కార్మిక వర్గం ఎన్నో విజయాలను సాధించింది. ప్యారిస్ మహాసభ ఇచ్చిన పిలుపుతో ఐరోపా, అమెరికాలలో ఎన్నడూ లేని ఉత్సాహానికి దారి తీసింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో మార్క్సిస్టు కార్యక్రమం ప్రాతిపదికగా కార్మికవర్గ సోషలిస్టు పార్టీలు ఆవిర్భవించసాగాయి. అలా కార్మిక సంఘాలు, కార్మిక పోరాటాలు అనేకం సాగాయి. అయితే మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నాయి. కరోనా నేపథ్యంలో మేడే వేడుకలకు కార్మిక వరం÷-గం దూరంగా ఉంటోంది. వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ఇప్పుడు ప్రపంచ దేశాలపై ఉ

చరిత్రలో నేటినిజం

కం॥ సన్నని ఆలా వనలో...
చెన్నుగ చెట బాంధు నట్టి శేమము లోడన్...
మన్నక గల తెంగ్రమలో...
'మన్నాడె' వెలగెను సీమలాలా కమునన్!!

(మే 1 మన్నాడే జయంతి..)

-రాధశ్రీ
సెల్: 9494481210

గొడుగులతో కరోనాకు చెక్

-కలెక్టర్ పిలుపుతో వెంటనే అమలు

చెన్నై,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు సామాజిక దూరం పాటించేలా గొడుగులతో వీధుల్లోకి రావాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ విజయ్‌కార్తికేయన్ పిలుపునిచ్చారు. తిరుప్పూర్ నగరంలో ఉపాధి కోసం వలస వచ్చిన కార్మికులకు లాక్ డౌన్ సమయంలో ప్రభుత్వం తరపున అందజేస్తున్న సహాయాల గురించి తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, అత్యవసర పనుల నిమిత్తం బయటకు వచ్చే వారు తప్పనిసరిగా గొడుగులతో రావాలని, అప్పుడే సామాజిక దూరం పాటించినట్టు అవుతుందని, ప్రభుత్వం లాక్ డౌన్‌ను ఎత్తివేసే వరకు ఈ ఆదేశాలను సలహాగా పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కాగా, మంత్రి ఉదుమలై రాధాకృష్ణన్ తిరుప్పూర్ ప్రభుత్వాస్పత్రిని బుధవారం ఉదయం సందర్శించి వైద్యశాఖ అధికారులతో చర్చించారు. వారందించిన సమాచారం మేరకు తిరుప్పూర్ జిల్లా వ్యాప్తంగా రెండ్రోజులుగా కరోనా పాజిటివ్ కేసులు లేవని, దీన్ని బట్టి ఒకటి, రెండ్రోజుల్లో ఈ జిల్లాను గ్రీన్ జోన్‌లోకి తీసుకొచ్చే అవకాశముందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.ఽ

రోడ్లపైకి వచ్చిన వారితో గుంజీలు తీయించిన పోలీసులు

అమృత్‌సర్,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): కరోనాను నియంత్రించేందుకు కేందప్రభుత్వం కఠినంగా లాక్‌డౌన్‌ను కొనసాగిస్తోన్న తరుణంలో ఉల్లంఘనులపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. కేంద్రం ఆదేశాలతో అన్ని రాష్ట్రాలతోపాటు పంజాబ్ ప్రభుత్వం లాక్ డౌన్ ను పొడిగించింది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసర పరిస్థితులుంటే తప్ప రోడ్ల పైకి రావొద్దని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నా..కొంతమంది పోలీసుల సూచనలు పాటించడం లేదు. అమృత్‌సర్ పట్టణంలో ఉదయం రోడ్లపై నుంచి వెళ్తున్న వారిని పోలీసులు ఆపారు. వారి ఐడీ కార్డులు, లాక్ డౌన్ పాసులు చూపించమని అడిగారు. అనుమతి లేకుండా రోడ్లపైకి వచ్చిన వారితో పంజాబ్ పోలీసులు నడిరోడ్డుపై గుంజీలు తీయించారు. ప్రజలు ప్రభుత్వానికి సహకరించి..ఇళ్లలోనే ఉండాలని పోలీసులు కోరార

వేషభాషలతో ప్రత్యేకంగా కనిపించే రిషీ

చిత్రపరిశ్రమలో చాక్లెట్ బాయ్‌గా పేరు
భార్య నీతూ సింగ్‌తో కలసి నటించిన కపూర్

ముంబై,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): బాలీవుడ్ చాక్లెట్ బాయ్‌గా రిషీ కపూర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. సినిమాల్లో అతను వేసే డ్రెస్సులు.. అతను వాడే మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంట్స్.. అవన్నీ అతన్ని స్టార్‌ను చేశాయి. హమ్ తుమ్ ఏక్ కమరేమే బంద్ హో.. అంటూ బాబీలో సాగిన పాటైనా.. చాందినీ తూ మేరి చాందినీ అంటూ సాగిన పాటైనా.. రిషీ తన స్టయిల్‌తో ఆకట్టుకునేవాడు. 1973లో రిలీజైన్ బాబీ సినిమా తర్వాత.. దేశవ్యాప్తంగా అతనిపై క్రేజ్ పెరిగింది. యువత గుండెల్లో అతను హార్ట్‌బీట్‌గా మారాడు.

చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి రొమాంటిక్ హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టు నుంచి విలన్ వరకు .. రిషీ అన్ని రోల్స్ ప్లే చేశాడు. 1952, సెప్టెంబర్ 4వ తేదీన రిషీ ముంబైలో జన్మించారు. మేరా నామ్ జోకర్ సినిమా కన్నా ముందు రిలీజైన శ్రీ 420 సినిమాలో బాల కళాకారుడిగా రిషి కనిపిస్తాడు. శ్రీ420 సినిమాలో సూపర్ హిట్ సాంగ్.. ప్యార్ హువా ఇక్‌రార్ హువా తెలిసిందే. అయితే ఆ పాట సాగుతున్నప్పుడు పిల్లలు నడుచుకుంటూ వెళ్లే సీన్ ఉంటుంది. ఆ సీన్‌లో సోదరుడు రణ్‌ధీర్ కపూర్‌తో పాటు తాను కూడా ఉన్నట్లు ఓ సారి రిషి కపూర్ తెలిపారు. వాస్తవానికి ఆ సాంగ్‌లో కనిపించేందుకు రిషీని అందరూ ఒప్పించాల్సి వచ్చింది. చిన్న పిల్లవాడు అయిన రిషికి నర్గిస్ చాక్లెట్ ఇచ్చిన తర్వాత అతను యాక్టింగ్ మొదలుపెట్టినట్లు చెబుతుంటారు.

లెజండరీ హీరో రాజ్ కపూర్ కుమారుడైన రిషీ కపూర్.. బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. చైల్డ్ ఆర్టిస్టుగా మేరీ నామ్ జోకర్‌తో అతని కెరీర్ మొదలైనట్లు చెబుతారు. డింపుల్ కపాడియాతో వచ్చిన తొలి ఫిల్మ్.. బాజీ ఓ సూపర్ హిట్. ఆ తర్వాత కర్జ్, ప్రేమ్ రోగ్, కూలీ, సాగర్, నగినా, చాందినీ, హెన్నా, బోల్ రాధా బోల్, దీవానా, హమ్ తుమ్, ఫనా, నమస్తే లండన్, లవ్ ఆజ్‌కల్, పాటియాల హౌజ్ లాంటి చిత్రాల్లో రిషి నటించాడు. మేరా నామ్ జోకర్ సినిమాకు రిషీకి జాతీయ ఫిల్మ్ అవార్డు దక్కింది. బాబీ సినిమాకు అతనికి ఫిల్మ్‌ఫేర్ అవార్డు దక్కింది. భార్య, హీరోయిన్ నీతూ సింగ్ కపూర్‌తో అతను కొన్ని హిట్ సినిమాల్లో నటించాడు. ఖేల్ ఖేల్ మే, కబీ కబీ, అమర్ అక్బర్ ఆంథోనీ, దూస్రా ఆద్మీ లాంటి చిత్రాల్లో ఈ జంట నటించింది. రిషీ కపూర్ కుమారుడు రణ్‌బీర్ కపూర్ కూడా ఈ తరం హీరోగా బాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నాడు. రిషీ కపూర్ మరణం సినీ జగత్తుకు తీరని లోటే.

లాక్‌డౌన్‌పై తమిళనాడులో 2న తుది నిర్ణయం

మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్న సిఎం

చెన్నై,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తి నిరోధానికి రెండో విడత లాక్‌డౌన్ ముగియనున్న నేపథ్యంలో మే 2వ తేదీన రాష్ట్ర మంత్రివర్గం సమావేశంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి అధ్యక్షతన జరిగే ఆ సమావేశంలో లాక్‌డౌన్‌ను కొనసాగించాలా వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం కరోనా వైరస్ అధికంగా సోకిన రెడ్ జోన్లే అధికంగా ఉన్నాయి. ముఖ్యంగా చెన్నై నగరంలో కరోనా బాధితుల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో లాక్‌డౌన్‌ను కొనసాగించడమే మంచిదని వైద్యనిపుణుల కమిటీ, 40 మంది ఐఏఎస్ అధికారులతో ఏర్పాటైన 12 నిఫా కమిటీలు సూచించాయి. ఈ కమిటీల సూచనలపై చర్చలు జరిపేందుకే మే 2వ తేదీ సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎడప్పాడి అధ్యక్షతన మంత్రి వర్గ సమావేశం జరుగనుంది. రాష్ట్రంలో కృష్ణగిరి జిల్లా మాత్రమే గ్రీన్‌జోన్‌గా ఉంటోంది. తక్కిన జిల్లాలు రెడ్ జోన్లు, ఎల్లోజోన్లుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కరోనా వైరస్ వ్యాప్తి నిరోధక చర్యల గురించి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించడంలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్రను పోషిస్తున్నారని, మలి విడత లాక్‌డౌన్‌ను పటిష్టంగా అమలు చేయడంలోన

నేటినిజం
శుక్రవారం 1-5-2020

ఆకుపచ్చదనం విస్తరించాలి!

అడవుల్లోను, గ్రామీణ ప్రాంతాల్లోని తోటల్లోను ఉండవలసిన ఈ మర్కట సముదాయాలు నగరాల్లోకి వచ్చి తిష్ఠ వేసి చాలా ఏళ్లయింది. ఇందుకు ఏకైక కారణం అడవులు, గ్రామాల్లోని తోటలు హతమారిపోయి ఉండడం. ఉన్న అడవుల్లో సైతం పండ్లు కాని, కాయలు కాని, పిందెలు కాని లేకపోవడం. అలాంటి చోట్ల కొన్నేళ్లు ఆకులను చిగుళ్లను నమిలిన కోతులు ఆ తర్వాత విసుగుపుట్టి గ్రామాల్లోని పొలాల్లోకి చొరబడినాయి. సజ్జ కంకులు, జొన్న కంకులు గ్రామాల్లో కన్పించడం లేదు. విష రసాయన నిహితమైన పత్తికాయలను– బాసిలస్ తురిన్‌జెన్సిస్– బీటీ– పత్తికాయలను కోతులు కాని, పక్షులు కాని భోంచేయవు. ఈ 'బీటీ' పత్తికాయలను భోంచేయడానికి 'బ్రహ్మ' సృష్టిలోని ప్రాణులు పనికిరావు. అందువల్ల విశ్వామిత్రుడు పూనుకొని తెల్లని ఈగలను, అందమైన పెద్ద పెద్ద గులాబీరంగు పురుగులను సృష్టించాడు! ఈ ఈగలు, 'గులాబీ'లు 'బీటీ' పత్తికాయలను భోంచేసి పోతుండడం వేఱు కథ. కందికాయలను మాత్రం కోతులు ఒలుచుకొని తినగలవు. కానీ ఇటీవల కందికాయలను కాని, దోసకాయలను కాని, తోటల్లోని పండ్లను కాని కోతులు తినడం లేదు.

వాటిని వాసన చూసి అసహ్యంతో పళ్లు ఇకిలించి పారిపోతున్నాయట! ఎందుకంటె పిందె దశ నుంచి గింజ ఏర్పడిన దశ నుంచి వాటిపై క్రిమిసంహారక రసాయన విషాల– పురుగు మందుల–ను అనేకసార్లు పిచికారీ– స్ప్రే– చేస్తున్నారు. ఇలా పురుగుల మందులను పిచికారీ చేయడానికి మాత్రమే ఎకరం కందిపంటకు ఐదువేల రూపాయల కంటె ఎక్కువ ఖర్చవుతోందట.. ఎఱువుల, విత్తనాల పెట్టుబడులు కాక..! తెలియని నాగరికులకు తెలిసిన గ్రామీణులు చెపుతున్నారు. ఈ 'పిచికారీ'లను కొట్టవలసినన్ని సార్లు కొట్టాలి. ఒక్కసారి మానివేసినప్పటికీ పెద్ద పెద్ద పురుగులు కందికాయలను మాత్రమే కాదు సజ్జకంకులను సైతం నమిలి మింగేస్తున్నాయట! అందువల్ల విషాల పిచికారీకి గురైన పంటలను, పండ్లను, కాయలను కోతులు తినడం లేదు. అందువల్ల మనుషులతో పాటు కోతులు కూడ నగరాలకు వలస వచ్చేశాయి. గుంపులు గుంపులుగా అంతస్థుల భవనాలపై సంచరిస్తున్నాయి. ఒక భవనం నుంచి మరో భవనం పైకి దూకుతున్నాయి. కొన్నాళ్ళు కుక్కలు, ఇపుడు కోతులు మనుషులతో సమానంగా ఆడుకుంటున్నాయి.

హరితహారంలో భాగంగా నాటుతున్న మొక్కలలో కనీసం ఇరవై ఐదు శాతం ఫలప్రదాతలు కావాలన్నది ఆయన చెప్పినమాట. అంటే గత నాలుగేళ్ల హరితహారం కార్యక్రమంలో పండ్ల మొక్కలను విరివిగా నాటలేదన్నది ఇప్పుడు ధ్రువపడిన వాస్తవం.

కనీసం ఇరవై ఐదు శాతం మొక్కలు కూడ పండ్ల జాతులు కాలేదు. అసలు నాటకపోవడం కంటె ఆలస్యంగానైనా వాటిని నాటడానికి పూనుకొనడం అభినందనీయం. కానీ హరితహారంలో భాగంగా నాటుతున్న ప్రతి వంద మొక్కలలో ఇరవై ఐదు పండ్ల మొక్కలే ఎందుకుండాలి? డెబ్బయి ఐదు శాతం ఇంకా ఎక్కువ శాతం పండ్ల మొక్కలు ఎందుకు నాటరాదు? భారతదేశంలో అనాదిగా పుట్టి పెరిగిన ప్రతిరకం మొక్క ఒక 'ఓషధి'.

ఈ మొక్కల ద్వారా వాటి ఆకుల ద్వారా పండ్ల ద్వారా పువ్వుల ద్వారా తేనెల ద్వారా పరిమళాల ద్వారా ప్రకృతి ప్రభావితం అయింది. ఆరోగ్యంగా మనుగడ సాగించింది. మానవులు, జంతువులు, పక్షులు ప్రకృతిలో భాగం. బ్రిటన్ దురాక్రమణ కొనసాగిన కాలంలో అటవీ విధ్వంసం మొదలైంది. ప్రపంచీకరణ పేరుతో జరుగుతున్న కృత్రిమ ప్రగతికి చెట్లు బలైపోతుండడం కొనసాగుతున్న చరిత్ర. అడవుల్లో ఆహారం దొరకని ఏనుగులు ఊర్లలో చొరబడి ఊరేగుతున్నాయి. ఊర్లలో పండ్లు కాని కాయలు కాని దొరకని ఉడుతలు అంతరించిపోయాయి. చిలకలు కొరికిన జామకాయల కథ గతం, వివిధ రకాల పక్షులు హతం! జంతుజాలం మనుగడ వృక్షజాలం మనుగడతో ముడివడి ఉంది. పండ్ల చెట్లంటే, పూల చెట్లంటే మానవులు తినగలిగిన పండ్లనిచ్చే చెట్లు మాత్రమే కాదు, మానవ ఉపయుక్తమైన పువ్వులనిచ్చే మొక్కలు మాత్రమే. మానవులు తినని, చూడని, వారికి తెలియని వందల జాతుల అడవి పండ్లను కోతులు తింటాయి, పక్షులు తింటాయి. అడవుల్లోని వానరాలు పువ్వులను, ఆకులను కూడ తింటాయి. తేనెటీగలు వేయిరకాల పువ్వుల నుంచి తేనెను సేకరిస్తాయి. అడవుల్లోని గాలి తేనెమయం. అందుకు కారణం సంప్రదాయ భారత జాతీయ జీవనం మధుమయమైంది! 'గాలి తేనెలతో నిండాలన్నది భారతీయుని అనాది నాదం'! 'నింపనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రకటించి ఉన్నారు. తెలుగు ప్రాంతంలోనే కాదు దేశమంతటా ఇలా యాబయి శాతం మేర అడవులు, ఆకుపచ్చదనం విస్తరించాలి!

కేంద్ర ఉద్యోగులకు మార్గదర్శకాలు

–ఆరోగ్య సేతు యాప్ సేఫ్ అంటేనే రావాలి

న్యూఢిల్లీ,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్‌తో కేంద్రప్రభుత్వ ఉద్యోగులు అనేకులు ఇంటికే పరిమితం అయ్యారు. ఎమర్జెన్సీ ఉన్న కొందరిని మాత్రమే విధుల్లోకి రప్పిస్తున్నారు. అది కూడా కరోనాత లక్షణాలు లేకుండా ఆరోగ్యంగా ఉన్నవారికే ప్రాధాన్యం ఇస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అంతా వెంటనే ఆరోగ్యసేతు యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, ఆ యాప్లో సేఫ్ అనే స్టేటస్ చూపినప్పుడు మాత్రమే ఆఫీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. అన్ని డిపార్ట్ మెంట్లలోని అధికారులు, ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆఫీసులకు రావడానికి సంబంధించి పలు సూచనలతో ఓ ఆర్డర్ జారీ చేసింది. ఆఫీసుకు వచ్చే ముందు ఆరోగ్య సేతు యాప్‌లో మీ స్టేటస్ ను తప్పనిసరిగా రివ్యూ చేయండి. యాప్లో సేఫ్ అని చూపించినా లేదా లో రిస్క్ అని చూపించినప్పుడు మాత్రమే ఆఫీసులకు రావాలని అందులో స్పష్టం చేసింది.ఒకవేళ బ్లూటూత్ ప్రాక్సామిటీ ఆధారంగా యాఎ÷–లో స్టేటస్ ను మోడరేట్ లేదా హైరిస్క్ గా చూపినట్లయితే ఆ ఏరియాల్లో ఉన్న వారు ఆఫీసులకు రావొద్దని, 14 రోజుల పాటు సెల్ఫ్ క్వారంటైన్లో ఉండాలని, మళ్లీ స్టేటస్ సేఫ్ లేదా లో రిస్కు వచ్చిన తర్వాతే బయటకు రావాలని పేర్కొంది. తప్పనిసరిగా గైడ్ లైన్స్ ను పాటించాలని ఆదేశించింది. డిప్యూటీ సెక్రటరీ అంతకంటే పై స్థాయి అధికారులు డ్యూటీలకు హాజరవుతున్నారు. మిగతా సిబ్బందిలో మూడింట ఒక వంతు మంది రొటేషన్ పద్ధతిలో విధులకు రావాలని అన్ని డిపార్ట్ మెంట్లకు ఆదేశాలిచ్చాయి.

త్వరలోనే ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారం

–డొమెస్టిక్ ప్రయాణాలకు అధ్యక్షుడి అనుమతి

వాషింగ్టన్,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): కరోనా ఎఫెక్ట్ పూర్తిగా తగ్గకపోయినప్పటికీ అమెరికాలో లాక్ డౌన్ నుంచి కొన్ని మినహాయింపులు ఇవ్వాలని ట్రంప్ నిర్ణయించారు. ముఖ్యంగా డొమెస్టిక్ ట్రావెల్స్‌కు వచ్చే వారం నుంచి అనుమతి ఇస్తామని చెప్పారు. వైట్ హౌజ్ లో మీడియాతో మాట్లాడిన ట్రంప్ దేశంలో ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చాల్సి ఉందన్నారు.

వచ్చే వారమే ఆరిజోనా స్టేట్‌లో పర్యటిస్తున్నట్లు ప్రకటించారు. కరోనా ఎఫెక్ట్ స్టార్ట్ అయిన తర్వాత ట్రంప్ వాష్టింగన్ నుంచి వేరే ప్రాంతానికి వెళ్లటంతో ఇదే మొదటిసారి. వ్యాపారాలు, ఇతర ఆర్థిక కార్యకలాపాలు కొనసాగిస్తేనే మళ్లీ దేశం గాడిలో పడుతుందని చెప్పారు. వ్యాక్సిన్ ఉన్న లేకున్నా ట్రంప్ కరోనా దానంతటే అది పోతుందని ట్రంప్ చెప్పారు. ఐతే అమెరికాలో కరోనా ఎఫెక్ట్ ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే దాదాపు 61, 361 మంది కరోనాతో చనిపోయారు. పది లక్షలకు పైగా కేసులు నమోదయ్యాయి. అమెరికాలో కరోనా వణికిస్తున్న ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ మాత్రం ఎన్నికల ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఈ ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగాల్సి ఉంది. కరోనా ఎఫెక్ట్ తో ఎలక్షన్స్ జరుగుతాయా లేదా అన్న అనుమానం ఉన్నప్పటికీ ట్రంప్ మాత్రం క్యాంపెయిన్ కు రెడీ అయిపోతున్నారు. ఎలక్షన్స్ వాయిదా వేయాలని ప్రత్యర్థి డెమోక్రటిక్ అభ్యర్థి జో బిడెన్ కోరిన ప్పటికీ ఆయన డోంట్ కేర్ అంటున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా త్వరలోనే ఆయన ఒహాయో రాష్ట్రంలోనూ పర్యటించనున్నారు. ఇందుకు సంబంధించి వైట్ హౌజ్ అధికారులు వివరాలు వెల్లడించారు. వైరస్ ప్రభావం ఎక్కువగా లేని రాష్ట్రాల్లో ముందుగా మీటింగ్‌లు నిర్వహించాలని భావిస్తున్నారు. న్యూయార్క్, న్యూజెర్సీ లాంటి ప్రాంతాల్లో మినహా అమెరికాలోని మిగతా రాష్ట్రాల్లో కరోనా ఎఫెక్ట్ పెద్దగా లేదు. దీంతో అసలు అధ్యక్ష ఎన్నికలను వాయిదా వేయాల్సిన అవసరం లేదని ట్రంప్ భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారమే ఈ ఏడాది నవంబర్ 3న ఎన్నికలు జరుగుతాయని ట్రంప్ స్పష్టం చేశారు.

దేశంలో కూరగాయల కొరత లేదు: కేంద్రం

న్యూఢిల్లీ,ఏప్రిల్29(ఆర్ఎన్ఎ): దేశంలో కూరగాయల కొరత లేదని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... లాక్‌డౌన్ నేపథ్యంలో సైతం దేశంలో కూరగాయల కొరత లేదన్నారు. వ్యవసాయం ఎంత ప్రాముఖ్యమో మనందరికి తెలిసిందే. కేంద్రం

ఎల్లప్పుడూ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో వ్యవసాయ ఆదాయం ఎంతో ముఖ్యమన్నారు. ఈ రోజు వరకు ఎవరూ కూడా కూరగాయల కొరత ఎదుర్కొలేదన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో సైతం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద దేశవ్యాప్త రైతులకు రూ. 17 వేల 986 కోట్లు వారి వారి ఖాతాల్లోకి జమ చేసినట్లు తోమర్ పేర్కొన్నారు.

ఎగ్జిట్ పాలసీ కోసం దేశం ఎదురుచూపు

హైదరాబాద్, ఏప్రిల్ 30:కరోనా నియంత్రణలో భాగంగా రెండోదశ లాక్‌డౌన్ ముగుస్తున్న దశలో ఎగ్జిట్ ఎలా ఉంటుందన్నది ఇప్పుడు ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఒక్కసారిగా లాక్‌డౌన్ ఎత్తేయడం కుదరదన్న విషయం ప్రపంచ అనుభవంలోకి వచ్చింది. అందుకు తొలిదశగా వలసకూలీలు, విద్యార్థులు, పర్యాటకులను ఎవరికి వారు తమ స్వరాష్ట్రాలకు తరలించే వెలసుబాటు కల్పించారు. ఇదే కోవలో సడలింపులు మెల్లగా ఉంటాయన్నది అర్థం చేసుకోవచ్చు. లాక్‌డౌన్ ఎత్తివేత ఒక ఎత్తయితే ఆయా రాంగాలను ఆదుకోవడం మరో ఎత్తు. మన ఆర్థిక రంగాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళతార్న ఆందోళన, ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. దీనిపై కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. కేవలం పేదలను ఆదుకునేందుకు నిధులు విడుదల చేయడం, బియ్యం పంపిణీ, జన్‌ధన్ ఖాతాల్లో నగదు జమవంటి కార్యక్రమాలు మాత్రమే సాగాయి. అయితే లాక్‌డౌన్ తో దాదాపు 30కోట్ల మంది ఉపాధి కోల్పోతారన్న అంచనాలు వస్తున్నాయి. అలాగే చిన్న,మధ్య తరహా పరిశ్రమలు ఇప్పుడే కోలుకునే పరిస్థితులు లేవు. ఇప్పుడు ఇదే ప్రధాన సమస్యల. ప్రభుత్వం ముందున్న పెద్ద సవాలి. ఆయా రాష్ట్రాలు కూడా కేంద్రం తీసుకునే నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాయి. ఇకపోతే భారత ఆర్థిక వ్యవస్థ వాస్తవిక వృద్ధిరేటు ఈ ఏడాది తిరోగమనంలోకి వెళ్తుందని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ యూబీఎస్ తేల్చి చెప్పింది. కరోనా మహమ్మారి కారణంగా భారత వృద్ధిరేటు అంచనాను నిరంతరం కుదిస్తున్న యూబీఎస్ తాజాగా దీన్ని మైనస్ 0.4 శాతానికి తగ్గించింది. కరోనా ఇప్పటి వరకు రెండోదశలోనే ఉంది. మూడో దశ గనుక ఏర్పడితే ఆదాయాల క్షీణత, కార్పొరేట్ రుణ ఎగవేతలు, బ్యాంకు ఎన్‌పీఏల వృద్ధి, రేటింగ్ తగ్గింపు వంటివి మరింత పెరిగిపోతాయని యూబీఎస్ పేర్కొంది. భారత జీడీపీకి ఏర్పడే నష్టం ప్రస్తుతం అంచనా వేస్తున్న దాని కన్నా 3 నుంచి 4 శాతం అధికంగా ఉంటుందని తెలిపింది. ఆ ప్రభావం వల్ల భారత దీర్ఘకాలిక వృద్ధిరేటు 5 శాతానికి కూడా పడిపోవచ్చునని, ఆ పరిస్థితి ఏర్పడితే రేటింగ్‌ను తగ్గించే విషయం తోసిపుచ్చ లేమని పేర్కొంది. ఈ దశలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను ఆదుకు నేందుకు మరిన్ని ఉద్దీపనలు ఇవ్వాల్సిందే. రుణఎగవేత దారులకు సంబంధించి ఇటీవలే 68వేల కోట్ల రూపాయలను ఆర్‌బిఐ రైట్ ఆఫ్ చేసింది. అలాంటి నిర్ణయం తీసుకున్నట్లు ప్రజలకు తెలియదు. దీనిపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. దీనిని రైటాఫ్ చేసినా, చేయకున్నా భారత ప్రజలకు వచ్చే లాభం లేదు. కానీ ప్రజలంతా బతకడానికి రుణమాఫీలు, మళ్లీ తాయిలాలు ప్రకటించక తప్పదు. కరోనా ప్రస్తుత స్థితిలోనే అదుపులోకి వస్తే లాక్‌డౌన్ మే నెల మధ్యవరకు కొనసాగవచ్చు. అలా అయితే పూర్తి స్థాయి కదలికలు, కార్యకలాపాలు జూన్ చివరికి ప్రారంభం కావచ్చు. వైరస్ వ్యాప్తి మరింత ఎక్కువ కాలం ఉంటే లాక్‌డౌన్ జూన్ నెలాఖరు వరకు కూడా ఉండొచ్చు. ఆ స్థితిలో ఆగస్టు చివరికి గాని పూర్తి కార్యకలాపాల పునరుద్ధరణ సాధ్యం కాదు. ఈ నాలుగైదు నెలలు ప్రజలు ఎలాంటి ఆదాయం లేకుండా జీవితం గడపడం సాధ్యం కాకపోవచ్చు. పేదలకు, తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి ఏదో రకంగా సాయం అందుతోంది. కానీ పేద, మధ్యతరగతి ప్రజలు ఎవరిని యాచించాలి. కరోనా వైరస్ మరో ఏడాది వరకు ప్రభావం చూపుతుందని అంచనా. అలా అయితే ఎత్తివేసిన లాక్‌డౌన్ మరోసారి విధించాల్సి రావచ్చు. ఆ పరిస్థితే వస్తే వచ్చే ఏడాది చివరి వరకు ఆర్థిక కార్యకలాపాల పూర్తి పునరుద్ధరణకు అవకాశం ఉండదు. ఆర్థిక వ్యవస్థకు అవరోధాలు, ప్రతికూలతలు మరింత ఎక్కువ సమయం కొనసాగుతాయి. ఇకపోతే ప్రస్తుతం ప్రపంచం మొత్తానికి వస్తు సరఫరాదారుగా చక్రం తిప్పుతున్న చైనాసహా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలన్నీ భారీ ప్రతికూలతలోకి జారుకుంటు న్నందువల్ల చాలా కంపెనీలు చైనా నుంచి ఉత్పత్తి కేంద్రాలను ఆకర్షణీయమైన ఇతర దేశాలకు మరలించే ప్రయత్నం చేయవచ్చు. ఇది భారత్÷–కు సువర్ణావకాశమని యూబీఎస్ తెలిపింది. మన పరిశ్రమ వర్గాలు కూడా అదే వాదం ప్రబలంగా వినిపిస్తున్నాయి. కరోనాకు పుట్టినిల్లయిన చైనా పరిస్థితులు చేతులు దాటిపోయే వరకు ఆ వ్యవహారాన్ని అత్యంత రహస్యంగా ఉంచడం పట్ల ప్రపంచం అంతా ఆ దేశంపై ఆగ్రహంతో ఉంది. అక్కడి ఉత్పత్తి కేంద్రాలను మూసివేసి అన్ని రకాలా సురక్షితమైన మరో దేశానికి తరలించాలని అవి యోచిస్తున్నాయి. చక్కని ప్యాకేజిలతో ఆ కంపెనీలకు మనం ఆహ్వానం పలకాలి. ఈ అవకాశాన్ని వినియోగించుకునేందుకు ప్రభుత్వం వెంటనే సరైన విధానాలతో ముందుకు రావాలని కోరాయి. డ్రోన్లు, రోబిటిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్, ఆటోమొబైల్, విడిభాగాలు, ఫార్మా, వైద్య పరికరాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తుల రంగాల్లో పెట్టుబడులకు మన దేశంలో అద్భుత అవకాశాలు ఉన్న విషయాన్ని అసోచాం గుర్తు చేసింది. ఇలాంటి అవకాశాన్ని జారవిడుచుకోకూడదని తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ లాంటి వారు అంటున్నారు. అంతేగాకుండా పారిశ్రామికరంగం పురోగమించాలంటే స్ట్రాటజీ గ్రూపు ఏర్పాటు చేయాల న్నారు. ఇకపోతే దేశీయ వినియోగమే మన దేశానికి ఉన్న పెద్ద సానుకూల అంశమని పారిశ్రామిక సంఘాలు పేర్కొంటున్నాయి. దేశీయ ఉత్పత్తిలో ఎక్కువ భాగం స్థానికంగానే వినియోగమయ్యే అవకాశం ఉన్నందున ఎగుమతుల కోసం పెద్దగా చూడాల్సిన అవసరం లేదు. దీనికి తోడు మన ఖజానాకు పెద్ద మొత్తంలో చిల్లు పెడుతున్న ముడి చమురు ధర ప్రస్తుతం భారీగా తగ్గడమూ, భారత్‌కు కలిసి వస్తుందని పరిశ్రమ వర్గాల అంచనా వేస్తున్నాయి. వినియోగ పరంగా మనకు మార్కెట్ ఉన్నా, ప్రజల కొనుగోలు శక్తి కూడా ముఖ్యం. ప్రజల చేతికి డబ్బు వచ్చేలా, ఉపాధి పెంచేలా ప్రణాళికలు ఉంటేనే ఇది సాధ్యం. ఈ తరహా ఆలోచనలు మోడీ ప్రభుత్వం చేయాల్సి ఉంది.

ఆర్థిక ఉద్దీపనలపై చర్చ చేయాలి

మహాపతనం నుంచి కోలుకునే చర్యలు ఉండాలి

దేశంయావత్తూ దీనికోసమే ఉత్కంఘటా చూపు

న్యూఢిల్లీ,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): గత ఏడాదితో పోల్చితే జనవరి–మార్చి త్రైమాసికంలో వృద్ధిరేటు 4.8 శాతం మేరకు క్షీణించింది. ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లో అయినా రెండేళ్లకు సరిపడా ఆహార నిల్వలుండడం మన దేశానికి ఎంతో సానుకూలమైన అంశంగా బావించాలి. కేంద్రం కూడా పదేపదే ఇదే విషయాన్ఇన గట్టిగానే చెబుతోంది. నిజానికి ఆహారధాన్యాలపై ఆధారపడే అవస్థ మనకు లేదు. పండించిన ధాన్యం కొనడానికే మనం వెనకాముందూ పడుతున్నాం. ఈ అత్యవసర ఆహార నిల్వలు విడుదల చేయడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయవచ్చుననేది అసాధారణ చర్యలు సమర్థించే వారి వాదనగా ఉంది. ప్రస్తుత క్లిష్ట పరిస్థితి నుంచి బయటపడాలంటే ప్రభుత్వం రుణసమీకరణ, నగదు ముద్రణ రెండూ సమతూకంగా చేపట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇందుకోసం ఆర్‌బిఐ, ప్రభుత్వం మధ్య సమన్వయం అవసరం. రుణసమీకరణ, నోట్ల ముద్రణ ఎంత నిష్పత్తిలో చేపట్టాలి అనేది చర్చల ద్వారా నిర్ణయించుకుని సమాంతరంగా ద్రవ్యోల్బణం 4–5 శాతం వద్ద కట్టడి చేసేలా జాగ్రత్త పడుతూ అడుగేయవచ్చు. ఆర్థిక వ్యవస్థను నిరాశావహ స్థితినుంచి కాపాడే ప్రయత్నంలో ఎఫ్ఆర్‌బిఎం పరిమితుల విషయంలో పట్టువిడుపు ధోరణి అనుసరించడం కూడా తప్పనిసరి. మళ్లీ ఆర్థిక వ్యవస్థ వృద్ధిపథంలోకి చేరుకునే వీలు కల్పించే చర్యలే ఇప్పుడు ప్రధానంగా చూడాలి. దేశంలో స్థూల వస్తూత్పత్తి ఇంత దారుణంగా పడిపోవడం 2008 సంవత్సరం నాలుగో త్రైమాసికంతర్వాత ఇదే ప్రథమమని వాణిజ్య శాఖ తెలిపింది. ఈ ధోరణిని పరిశీలిస్తే ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో జీడీపీ మరింత దారుణంగా 40 శాతం వరకు పడిపోవచ్చుని అంచనా. . కరోనా నేపథ్యంలో ఇప్పుడు ఆర్థికరంగాన్ఇన గాడిలో పెట్టాలంటే ఉద్దీపనలు తప్పినసరి. ఇలాంటి మహా ఉద్దీపన ఇవ్వాలంటే భారీ ఆర్థిక వనరులు సమీకరించాలి. అవి ఎలా అందుబాటులోకి తేవాలన్నది మరో ప్రధానాంశం. ప్రభుత్వం భారీగా రుణాలు సమీకరించడం ఒకటైతే డిమాండు ఉద్దీపన కోసం పెద్ద మొత్తంలో కరెన్సీ నోట్లు ముద్రించి పలు పథకాలు, కార్యక్రమాల ద్వారా ఆ సొమ్ము ప్రజల చేతికి అందించడం రెండోదన్న వాదన ఆర్థికవేత్తల నుంచి వస్తోంది. 1997లో రంగరాజన్ ఆర్‌బీఐ గవర్నర్ అయిన తర్వాత భారీగా నోట్లు ముద్రించి ప్రభుత్వ లోటును పూడ్చే విధానానికి స్వస్తి పలికారు. ఆ తర్వాతే మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి పథంలో దూసుకుపోయింది. అసాధారణ పరిస్థితులు ఎదురైనప్పుడు అసాధారణ చర్యలు తప్పవనే అభిప్రాయం ఆర్‌బీఐ మాజీ గవర్నర్లు కూడా వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం డిమాండును పెంచేందుకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. చరిత్రలోనే అతి ఘోరమైన ఆర్థిక మాంద్య స్థితి నుంచి ఇలాంటి చర్యల ద్వారానే అమెరికా, యూరోపియన్ దేశాలు బయటపడ్డాయి. అదే పరిస్థితి ఇంచుమించుగా పునరావృతం అవుతున్న ప్రస్తుత తరుణంలో ఆర్థిక వ్యవస్థను, 130 కోట్ల జనాభాను బతికించుకోవడం ఎలా అన్నదే ప్రధానం. అందుకు అనుగుణంగా కార్యాచరణ చేయాలి.

వలసకూలీలకు అండగా వ్యవసాయ శాఖ మంత్రి

వనపర్తి,ఏప్రిల్ 30: ముంబయిలో ఉంటున్న వనపర్తి జిల్లాకు చెందిన వలసకూలీలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అండగా నిలిచారు. 520 కుటుంబాలకు మంత్రి అనుచరులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ముంబయిలోని థానే, కిషాన్ నగర్, కల్వ, విఠావా, కారేగావ్, పార్శిక్‌నగర్, కల్హేర్, మలాడ, బాల్కూమ్ ప్రాంతాల్లో నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు మంత్రి అనుచరులు తెలిపారు. ప్రతి కుటుంబానికి 5 కేజీల బియ్యం, 3 కేజీల గోధుమపిండి, టీ పొడి, 200 గ్రాముల పసుపు, కేజీ కంది పప్పు, కేజీ చక్కెర, కేజీ అలుగడ్డ, కేజీ ఉల్లిగడ్డ, 4 సబ్బులను అందజేశారు.

లాక్‌డౌన్ ముగిసే వేళ కేంద్రం కీలక ప్రకటన

ఎక్కడికక్కడ చిక్కుకుపోయిన వారికి ఊరట

విద్యార్థులు, కార్మికులు, పర్యాటకుల తరలింపునకు అనుమతి

న్యూఢిల్లీ,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ ముగుస్తున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అంతరాష్ట్ర ప్రయాణాలకు అనుమతి తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం పలు మార్గదర్శకాలను విడుదల చేసింది. వలస కూలీలు, కార్మికులు, విద్యార్థులు, పర్యాటకుల తరలింపుపై హోంశాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది.

తరలింపుపై ఇరు రాష్ట్రాలు పరస్పరం అంగీకారానికి రావాలంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు నోడల్ అధికారులను నియమించుకోవాలని సూచించింది. అందరికీ పరీక్షలు నిర్వహించిన తర్వాతే కరోనా లక్షణాలు లేని వ్యక్తుల తరలింపును చేపట్టవచ్చని పేర్కొంది. తరలించే సమయంలో భౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. బస్సులను సైతం శానిటైజ్ చేసి నిబంధనలు పాటించాలని హోంశాఖ పేర్కొంది. దేశవ్యాప్త లాక్‌డౌన్ మరో నాలుగు రోజుల్లో ముగుస్తుందనగా కేంద్ర హోంశాఖ అంతరాష్ట్ర ప్రయాణాలపై తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉపాధి లేకపోవడంతో స్వస్థలాలకు వెళ్లేందుకు అనుమతి లేక, ఉన్న చోట నానా అవస్థలు పడుతున్న వలస కార్మికులకు భారీ ఊరట కల్పిస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇబ్బందులు పడుతున్న వలస కార్మికులు, యాత్రికులు, విద్యార్థులు సొంత రాష్ట్రాలకు వెళ్లేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోం శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. వారిని తరలించేందుకు బస్సులను వినియోగించుకోవాలని ఆయా రాష్ట్రాలకు కేంద్రం సూచన చేసింది.

ఆ బస్సులను శానిటైజ్ చేయాలని, బస్సుల్లో కూర్చునే వ్యక్తులు భౌతిక దూరం పాటించాలని కేంద్ర హోం శాఖ మార్గదర్శకాల్లో పేర్కొంది. అయితే.. తరలించే ప్రతీ వ్యక్తికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని.. కరోనా లక్షణాలు లేని వ్యక్తులనే తరలించాలని కేంద్రం స్పష్టం చేసింది. స్వస్థలాలకు వెళ్లిన ప్రతీ ఒక్కరూ హోం క్వారంటైన్ పాటించేలా స్థానిక వైద్య అధికారులు బాధ్యత తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్రం తాజా ప్రకటనతో.. పలు రాష్ట్రాల్లో ఇబ్బందులు పడుతున్న లక్షల మంది వలస కార్మికులకు, యాత్రికులకు, విద్యార్థులకు ఊరట లభించినట్టయింది.

నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న వ్యాపారి అరెస్ట్

కరీంనగర్, మే 30:కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో పొగాకు ఉత్పత్తులకు బానిసలుగా మారిన వ్యక్తుల బలహీనతలను ఆసరాగా చేసుకుని నిషేధిత గుట్కా, ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న ఒక వ్యాపారి నిల్వలు ఉంచిన డంప్ పై కరీంనగర్ టాస్క్ ఫోర్స్ విభాగం అధికారులు, సిబ్బంది గురువారం ఉదయం మెరుపు దాడి నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

కరీంనగర్ పట్టణం లోని ముకరంపురా ప్రాంతానికి చెందిన వ్యాపారి చుండూరు పవన్ కుమార్ (39)గుట్కా, ఇతర నిషేధిత పదార్థాలను వ్యాపారం చేస్తున్నారన్న పక్క సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ మరియు కరీంనగర్ టూటౌన్ పోలీస్ లు గుట్కా దందా చేస్తున్న వ్యాపారి కదలికలను గుర్తించి ఈ దాడులను నిర్వహించారు.

ప్రస్తుతం లాక్ డౌన్ పరిస్థితుల్లో నిషేధిత పొగాకు ఉత్పత్తులకు డిమాండ్ ఎక్కువగా ఉందని గుర్తించి, హైదరాబాద్ నుండి ఈ ఉత్పత్తులను దిగుమతి చేసున్నట్లు వ్యాపారి వెల్లడించారు. రెట్టింపు ధరలకు విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు.

లాక్ డౌన్ తో వ్యాపారాలు స్తంభించడంతో ఇదే అదునుగా భావించి సులువుగా అధ

ఫిక్కి,ఇతర ప్రముఖ పరిశ్రమ సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన శ్రీమతి హర్‌సిమ్రత్ కౌర్ బాదల్

హైదరాబాద్, ఏప్రిల్ 30:ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ప్రస్తుత తీరుతెన్నులు , లాక్ డౌన్ అనంతర కాలంలో పరిశ్రమ అవసరాల గురించి చర్చించడానికి ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఉ ఇండస్ట్రీ (ఈఎఅఅఎ) దాని సభ్యులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌కు కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీమతి హర్ సిమ్రత్ కౌర్ బాదల్ అధ్యక్షత వహించారు.

కేంద్ర మంత్రి హర్ సిమ్రత్ కౌర్‌ను , ఫిక్కీ సెక్రటరీ జనరల్ శ్రీ దిలీప్ చెనోయ్ స్వాగతించారు .లాక్‌డైన్ ప్రారంభమైనప్పటి నుండి ఆహార పరిశ్రమకు ఆమె నిరంతరం సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు

కోవిడ్ మ19 వ్యాప్తిని అరికట్టే చర్యలలో రాజీ పడకుండా పూర్తి సామర్థ్యంతో కార్యకలాపాలను పునరుద్ధరించడానికి పరిశ్రమ ప్రాముఖ్యతను కేంద్ర మంత్రి ఉదహరించారు. సీనియర్ అధికారులు ఇన్వెస్ట్ ఇండియా సభ్యుల నేతృత్వంలోని మంత్రిత్వ శాఖ టాస్క్ ఫోర్స్ ఇప్పటికే సమన్వయంతో పనిచేస్తోంది. పరిశ్రమ సభ్యులు , రాష్ట్రాలలో ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్ల విషయంలో వారికి సహాయపడుతోంది..

దేశంలోని వివిధ ప్రాంతాల్లో పండించిన పంటలు , త్వరగా పాడైపోయే స్వభావంగల పంటలను రైతులు కోల్పోయే విషయమై హర్సిమ్రత్ కౌర్ బాదల్ ప్రధానంగా ప్రస్తావించారు, పండించిన గోధుమలు, వరి, పండ్లు, కూరగాయలు ఇతర పాడైపోయే వస్తువులను సేకరించడానికి పరిశ్రమలు ముందుకు రావాలని , తద్వారా రైతులకు ప్రయోజనం కల్పించాలని,కేంద్ర మంత్రి 2020 ఏప్రిల్ 28 న జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా ఫిక్కి సభ్యులందరినీ అభ్యర్థించారు. కొన్ని విషయాలలో మంత్రిత్వ శాఖ తగిన జోక్యం చేసుకోవాలని కోరుతూ పరిశ్రమ సభ్యులు ఇప్పటికే తాము ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను ఈ సందర్భంగా ఉదహరించారు. వివిధ కంటైనర్ జోన్లలో ఆపరేటింగ్ సదుపాయాల కోసం ఎన్.ఒ.పి అవసరాలు చూడాలని, సవాళ్లను పరిష్కరించడానికి రాష్ట్ర స్థాయిలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రత్యేకంగా నోడల్ అధికారులు ఉండాలని, సౌకర్యాలను నిర్వహించడానికి సరఫరా గొలుసును నిర్వహించడానికి కార్మికుల పాస్‌ల జారీకి ప్రామాణిక ప్రోటోకాల్ ఉండాలని, కోవిడ్ క్లస్టర్లను గుర్తించే ప్రక్రియను పున: పరిశీలించాలని కోరారు..

ఆహార కర్మాగారాలు కంటైన్‌మెంట్ జోన్లలో పనిచేయడానికి వివరణాత్మక మార్గదర్శకాల అవసరం ఉందన్న దానిపై మంత్రి అంగీకరించారు, అలాగే పరిశ్రమ వర్గాలు, కార్మికుల రక్షణకు అవసరమైన చర్యలను చేపట్టగలిగితే . 60-75శాతం మంది కార్మికులను ఆయా సంస్థలలో పనిచేయడానికి అనుమతించాలనే ఆలోచనకూడా ఉంది. రిటైల్ పరిశ్రమను పునరుద్ధరించడానికి ఆలోచనలు కూడా తెలపాల్సిందిగా పరిశ్రమ వర్గాలను కోరారు.

పెద్ద విలువైన ఫుడ్ ప్యాక్‌ల డిమాండ్ ఇళ్లల్లో పెరగడం వల్ల ఆహార పరిశ్రమ వృద్ధిని సాధిస్తుందని, సరఫరా వ్యవస్థలు తిరిగి ప్రారంభమైన వెంటనే పరిశ్రమ పునరుద్ధరించడం ప్రారంభిస్తుందని సభ్యులు పేర్కొన్నారు.

దేశంలో క్లిష్ట సమయంలో ఆహార ఉత్పత్తుల సరఫరాను నిర్వహించడానికి సహకరించినందుకు ఫిక్కి , దాని సభ్యులకు, ఎప్.పి.ఐ కార్యదర్శి పుష్ప సుబ్రహ్మణ్యం ధన్యవాదాలు తెలిపారు. లాజిస్టిక్స్, గిడ్డంగి కార్యకలాపాలు, కార్మికులు, వాహనాల కదలికలకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన సూచనలను ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిందని ఆమె తెలిపారు. నిర్దిష్ట సమస్యలు ఏవైనా ఉంటే వాటి పరిష్కారం కోసం గ్రీవెన్స్ సెల్ దృష్టికి తేవాలని ఆమె సూచించింది.అధిక శ్రామికశక్తిని పరిశ్రమలలో తిరిగి చేరడానికి ప్రభుత్వం అనుమతించడం విషయమై, పరిశ్రమ నుండి ఒక వర్కింగ్ మోడల్‌ను కూడా వారు ఆహ్వానించారు. ఆహార పరిశ్రమకు తోడ్పడే స్కీమ్‌ను రూపొందించేందుకు సభ్యుల నుండి సూచనలను కూడా ఆహ్వానించారు.

శ్రీ హేమంత్ మాలిక్, చైర్, ఫిక్కీ ఫుడ్ ప్రాసెసింగ్ కమిటీ , సిఇఒ-ఐటిసి ఫుడ్స్ డివిజన్ , ప్రముఖ పరిశ్రమ సభ్యులు శ్రీ సైమన్ జెరోజ్, ప్రెసిడెంట్ కార్గిల్ ఇండియా, శ్రీ టి కృష్ణకుమార్, కోకా కోలా ఇండియా, శ్రీ మోహిత్ ఆనంద్, కెల్లాగ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ , శ్రీ ఇండియా మొండేలెజ్ ఇంటర్నేషనల్ శ్రీ దీపక్ అయ్యర్, సిటిఒ ఎంటిఆర్ ఫుడ్స్, సంజయ్ శర్మ, మేనేజింగ్ డైరెక్టర్ అమూల్, శ్రీ తరుణ్ అరోరా, సిఇఒ జైడస్ వెల్నెస్ తదితరులు, పరిశ్రమకు సంబంధించి ప్రస్తుత పరిస్థితులపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ ఆలోచనలు మరింత ముందుకు సాగాలి.

అవసరమైన చర్యల కోసం ఈ సిఫార్సులను ఇప్పటికే సంబంధిత మంత్రిత్వ శాఖల వారి దృష్టికి తీసుకువెళ్లినట్టు పరిశ్రమ సభ్యులకు తెలియజేశారు.

పరిశ్రమల సభ్యులకు మంత్రిత్వ శాఖ నుండి అవసరమైన సహకారం ఉంటుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు ఏదైనా సహాయం కోసం టాస్క్‌ఫోర్స్‌తో సంప్రదించాలని సభ్యులందరికీ సూచించారు.

దేశవ్యాప్తంగా కోటికి పైగా ముఖ మాస్క్‌లను తయారు చేసిన స్వయం సహాయక బృందాలు

హైదరాబాద్, ఏప్రిల్ 30:దేశవ్యాప్తంగా వివిధ స్వయం సహాయక బృందాలు (ఎస్‌హెచ్‌జీ) కోటికి పైగా ముఖ మాస్క్‌లను తయారు చేశాయి.

కేంద్ర గృహ మరియు పట్టణాభివృద్ధి శాఖ యొక్క డీఏవై-ఎన్‌యుఎల్‌ఎం ప్రతిష్టాత్మక పథకంలో భాగంగా కోవిడ్ -19 తో పోరాటానికి ఎస్‌హెచ్‌జీలు చేస్తున్న నిర్విరామప్రయత్నం, సానుకూల శక్తి మరియు కనబరిచిన ఐక్య సంకల్పాన్ని ఈ చర్య ప్రతిబింబిస్తోంది.మిషన్ మద్దతుతో మహిళలు ఎలా సగర్వ పారిశ్రామికవేత్తలుగా ఎదిగి చూపారని ఈ గర్వించదగ్గ క్షణంలో తేల్చి చెబుతోంది.

దేశంలో ఎస్‌హెచ్‌జీల మహిళలు కనబరుస్తున్న స్థితిస్థాపకత విధానం ఇతరులు తమ ప్రయత్నాలను మరింత శక్తితో ద్విగునీకృతం చేసే విధంగా ప్రేరేపిస్తోంది. నిజమైన అర్థంలో ఇది జీవితాలను పరిరక్షించడంలో మహిళా సాధికారతను ప్రతిబింబిస్తోంది.

ఎస్‌హెచ్‌జీ సభ్యులైన కొందరు మహిళల అభిప్రాయాలు..

శ్రీమతి శుభంగి చంద్రకాంత్ ధైగుడే సమృద్ధి ఏరియా లెవల్ ఫెడరేషన్ (ఎఎల్ఎఫ్) అధ్యక్షురాలు. ఆమె ఫోన్ ద్వారా ఆర్డర్లు సేకరించి మహారాష్ట్రలోని టిట్వాలాలోని తన ఇంటి వద్ద ఉంటూ ముఖ మాస్క్‌లను కుట్టారు. తాము మొత్తం 50000 మాస్క్‌లను తయారు చేశామని తెలిపింది.

ఈ కార్యక్రమంలో శుభంగి చంద్రకాంత్‌తో పాటుగా మరో 45 మంది మహిళలు ముఖ మాస్క్‌ల తయారీ ప్రక్రియలో పాలుపంచుకున్నారు.

కోవిడ్-19 వ్యాప్తి వంటి కఠిన సమయంలో దేశ ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడేలా ముఖ మాస్క్‌లను తయారు చేసి అందించడం ఎంతో సంతృప్తిగాను సగర్వంగా ఉందన్నట్టు ఆమె ప్రత్యేకమైన చిరునవ్వుతో వెల్లడించింది.

రాజస్థాన్ రాష్ట్రం కోటలోని సావర్ణి ఎస్‌హెచ్‌జీ సభ్యురాలైన శ్రీమతి మీనూ ఝా మాట్లాడుతూ, తాము వేసిన ఈ చిన్న అడుగు ఇతరులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు.

దీనిని తాము ఊహించలేదని చెప్పారు. లాక్‌డౌన్ అమలులో ఉన్న ఈ సమయంలో కూడా ఈ పోరాటంలో సహకరించేందుకు వీలుగా ప్రత్యేక సామర్థ్యం మనందరికీ ఉందని శ్రీమతి మీనూ ఝా పునరుద్ఘాటిస్తుంది.

అస్సోం రాష్ట్రపు నాగావ్ లోని రన్జూన్ స్వయం సహాయక బృందం సభ్యురాలైన శ్రీమతి రష్మి మాట్లాడుతూ అస్సాంలో సాంప్రదాయ వస్త్రం మరియు గౌరవ చిహ్నమైన గామోచా నేడు ఆరోగ్యం, భద్రత మరియు పరిశుభ్రతలకు చిహ్నంగా మారిందని అన్నారు. ఈ సాంప్రదాయ వస్త్రాన్ని ఉపయోగించి ముసుగులు తయారు చేయడంలో తాము బిజీగా ఉన్నట్టు తెలిపారు.

జమ్ము కాశ్మీర్ రాష్ట్రం కతువాలోని ప్రాయాస్ స్వయం సహాయక బృందం సభ్యురాలైన శ్రీమతి ఉపేష్ అందోత్రా మాట్లాడుతూ త్రివర్ణం కలిగిన ముఖ మాస్క్‌లను తయారుచేయటాన్ని తాను గర్వ కారణంగా భావిస్తున్నామని తెలిపారు. .

ప్రపంచ ఆరోగ్య సంస్థ వల్లనే ఇదంతా

మరోమారు దుయ్యబట్టిన అమెరికా అధ్యక్షుడు
కరోనాకు చైనాయే కారణమంటూ ఆగ్రహం
ఆ దేవానికి విడి భాగాల ఎగుమతులపై ఆంక్షలు

వాషింగ్టన్,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): కరోనా కేసులు, మరణాలు రెండింటిలోనూ అగ్రస్థానంలోకి దూసుకు పోయిన అమెరికాలో కొన్ని వారాలుగా వ్యాపారాలు, పారిశ్రామిక సంస్థలో మూసివేతలో ఉన్నాయి. కరోనాకు దారుణంగా ప్రభావితమైన అమెరికా వచ్చే త్రైమాసికానికి మహాపతనంలోకి జారుకునే ప్రమాదం ఉన్నదని విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. కరోనా మహమ్మారి విజృంభణ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ)పై ధ్వజమెత్తారు. కరోనా తీవ్రత గురించి ప్రపంచాన్ని అప్రమత్తం చేయడంలో సంస్థ విఫలమైందని మండిపడ్డారు. డబ్ల్యూహెచ్ఓ చైనా పైప్ ఆర్గాన్ గా పనిచేస్తోందని.. మహమ్మారికి పుట్టినిల్లయిన చైనా చెప్పిన మాటలే వ్లలవేస్తోందని విమర్శించారు.

కరోనా వ్యాప్తిలో డబ్ల్యూహెచ్ఓ పాత్రపై విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు. అదే విధంగా వుహాన్ పట్టణంలో ప్రాణాంతక వైరస్ పురుడుపోసుకోవడానికి గల కారణాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని పునరుద్ఘాటించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే తమకు కొంత సమాచారం అందిందని.. డబ్ల్యూహెచ్ఓ పనితీరు పట్ల సంతోషంగా లేమని ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చే అమెరికాను.. అంతర్జాతీయ సంస్థ తప్పుదోవ పట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరస్ గురించి డబ్ల్యూహెచ్ఓకు నిజాలు ముందే తెలుసా లేదా తెలిసినా తమకు చెప్పలేదా అన్న విషయాలపై తమకు అవగాహన లేదన్నారు.ఏదేమైనా సంస్థ చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తోందని, అక్కడ ఏం జరుగుతుందో ముందే తెలిసినపుడు వారి ప్రయత్నాలకు క్లలెం వేయాల్సిందని అభిప్రాయపడ్డారు. ఏడాదికి దాదాపు 400 నుంచి 500 మిలియన్ డాలర్ల చొప్పున అమెరికా డబ్ల్యూహెచ్ఓకు నిధులు సమకూరుస్తోందన్న ట్రంప్... ఇప్పుడు ఆ సొమ్మును విశ్వసనీయంగా పనిచేసే గ్రూపులకు ముట్టజెప్పు తామే తప్ప డబ్ల్యూహెచ్ఓ ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇక వైరస్ ఆనవాళ్లు బయటపడిన వెంటనే చైనా తమ దేశం నుంచి బయటకు వెళ్లే అంతర్జాతీయ విమానాలకు అనుమతినిచ్చింది గానీ.. తమ దేశంలోకి ఎవరినీ రానివ్వలేదన్న ట్రంప్.. చైనా చేసిన పని వల్ల ఇటలీ వంటి దేశాల పరిస్థితి ఎలా మారిందో అందరికీ తెలిసిందేనన్నారు. చైనాలోని ఈ పరిణామాలన్నింటిని గమనించి ప్రపంచానికి వైరస్ గురించి డబ్ల్యూహెచ్ఓ ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. తాము ముందు జాగ్రత్తగా వ్యవహరించి చైనా నుంచి విమానాలను నిషేధించినందు వల్ల చాలా మంది ప్రజల ప్రాణాలు కాపాడుకోగలిగామని వ్యాఖ్యానించారు. డబ్ల్యూహెచ్ఓ విఫలమైన నేపథ్యంలో సరికొత్త ప్రతిపాదనలతో ముందుకు వస్తామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే డబ్ల్యూహెచ్ఓకు నిధులు నిలిపివేసిన ట్రంప్.. అందుకు ప్రత్యామ్నాయంగా వేరే సంస్థను తెరమీదకు తెచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు అమెరికా నుంచి చైనాకు జరుగుతున్న ఎగుమతులపై ట్రంప్ సర్కారు మరిన్ని కఠిన ఆంక్షలు విధించింది. ముఖ్యంగా సివిల్ ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలు, సెమికండక్టర్లకు సంబంధించిన ఉత్పత్తుల ఎగుమతిపై నిఘా పెంచింది. కొత్త నిబంధనల ప్రకారం చైనాలోని సైనిక సంస్థలకు ఈ ఉత్పత్తులను అమ్మాలనుకుంటే అమెరికా సంస్థలు ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సిందే. ఒకవేళ ఈ ఉత్పత్తులను సైనిక అవసరాలకు కాకుండా పౌర అవసరాల కోసం విక్రయించినా అనుమతులు తప్పనిసరి. 'సైనిక అవసరాల కోసం అమెరికా సంస్థల నుంచి కొనుగోలు చేసిన ఉత్పత్తులను దుర్వినియోగం చేసిన చరిత్రలున్న దేశాలతో వ్యాపార సంబంధాలను నిశితంగా గమనించాల్సిన అవసరం చాలా ఉన్నదని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి విల్బర్ రాస్ ఓ ప్రకటనలో అన్నారు. చైనా, రష్యా, వెనిజులాల్లోని కొన్ని సంస్థలు అమెరికా ప్రయోజనాలకు ముప్పు తెచ్చేలా నడుచుకుంటున్నాయని, అందుకే అమెరికా టెక్నాలజీ తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కాగా, అమెరికాలోని విదేశీ సంస్థలు సైతం సదరు ఉత్పత్తులను చైనాకు ఎగుమతి చేయాలంటే తమతమ దేశాల అనుమతులతోపాటు అమెరికా అనుమతి కూడా తప్పనిసరి చేసే యోచనలో ఉన్నట్లు ఈ సందర్భంగా రాస్ తెలియజేశారు.

విజిలెన్సు కమిషనర్ గా నేడు పదవీ ప్రమాణం చేసిన ప్రముఖ బ్యాంకర్ శ్రీ సురేష్ ఎన్. పటేల్

హైదరాబాద్, ఏప్రిల్ 30:శ్రీ సురేష్ ఎన్.పటేల్ విజిలెన్సు కమిషనర్ గా నేడు పదవీ ప్రమాణం చేశారు. భౌతిక దూరం నియమాలు పాటిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ విజిలెన్సు కమిషనర్ శ్రీ సంజయ్ కొఠారి వీడియో లింక్ ద్వారా శ్రీ సురేష్ ఎన్.పటేల్ చేత పదవీ ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మరో విజిలెన్సు కమిషనర్ శ్రీ శరద్ కుమార్, కార్యదర్శి ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ రంగంలో శ్రీ పటేల్ కు మూడు దశాబ్దాల అనుభవం ఉంది. ఆంధ్రా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ గాను, ఓరియంటల్ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గాను పని చేశారు. అంతే కాకుండా ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా, నాబార్డ్ బ్యాంకర్స్ ఇన్స్టిట్యూట్ అఫ్ రురల్ డెవలప్మెంట్ సభ్యునిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ చైర్మన్ గా, బ్యాంకర్స్ ఇన్స్టిట్యూట్ అఫ్ రూరల్, ఎంట్రప్రేన్యూవర్షిప్ డెవలప్మెంట్ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు.

ఆర్బీఐకి చెందిన బోర్డు ఫర్ రెగ్యులేషన్ అండ్ సూపర్విజన్ అఫ్ పేమెంట్ అండ్ సెటిల్మెంట్స్ సిస్టమ్స్ (బిపిఎస్ఎస్) శాశ్వత ఆహ్వానితుడిగా శ్రీ పటేల్ ఉన్నారు. విజిలెన్సు కమిషనర్ నియామకానికి ముందు అడ్వైజరి బోర్డు ఫర్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్సియల్ ఫ్రాడ్స్ (ఏబిబిఎఫ్ఎఫ్) సభ్యుడిగా ఉన్నారు. విజిలెన్సు కమిషనర్ పదవీ కాలం నాలుగేళ్లు లేదా అతని వయసు 65 సంవత్సరాలు వచ్చే వరకు ఉంటుంది. సెంట్రల్ విజిలెన్సు కమిషన్ లో సెంట్రల్ విజిలెన్సు కమిషనర్, ఇద్దరు విజిలెన్సు కమిషనర్లు ఉంటారు.

మామిడి రైతులకు మార్కెటింగ్ సౌకర్యం

బెనిషాన్ కంపెనీతో లాభాల పంట
మామిడికాయల సేకరణ కేంద్రం ప్రారంభించిన మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): మామిడి రైతులకు అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందని, ఇక్కడి నుంచి మార్కెట్‌కు పంటను తరలించుకోవచ్చని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. రైతులకు తరుగు ఇబ్బంది, వ్యయ ప్రయాసాలు తప్పుతాయన్నారు.మామిడి రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర, మార్కెటింగ్ వసతులు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టి ఎఫ్‌పీసీ ద్వారా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి బెనిషాన్ కంపెనీతో ఒప్పందం చేసిందన్నారు. గడ్డి అన్నారం మార్కెట్ ధర ప్రకారం రోజువారీగా ధరలు ఉంటాయన్నారు. సిద్దిపేట జిల్లా సంగనూరు మండలం వెంకటాపూర్‌లో మామిడి కాయల సేకరణ కేంద్రాన్ని మంత్రి హరీష్‌రావు గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. ఈ కేంద్రం ఏర్పాటుతో మామిడి రైతులకు మూడురకాలుగా మేలు చేకూరుతుందన్నారు. ఈ ప్రాంతంలో 1700 ఎకరాల విస్తీర్ణంలో మామిడి తోటలు ఉన్నాయని మంత్రి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 13 వేల 400 ఎకరాల్లో మామిడి తోటలు సాగు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో నంగునూరు, కోహెడ, అక్కన్నపేట, మద్దూరు, చిన్నకోడూర్, కొండపాక, జగదేవ్‌పూర్ మండలాల్లో మామిడి సాగు విస్తీర్ణం అధికంగా ఉన్న దృష్ట్యా బెనిషా కొనుగోళ్ల కేంద్రాలను ఈ పంటకే అందించేలా ఏర్పాటు చేయించాలని డీఆర్డీఏ పీడీ గోపాల్ రావుకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. బెనిషాన్ కంపెనీ ముందస్తుగా తీసుకున్న ఇండెంట్ ఆధారంగా బిగ్ బాస్కెట్, రత్నదీప్, రిలయన్స్, మోర్, మహారాష్ట్ర, గుజరాత్ లాంటి రిటైలర్స్‌కు విక్రయాలు జరుపుతుందన్నారు. మామిడి రైతులు ఫీల్డ్, క్షేత్రస్థాయిలోనే మార్కెటింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. బెనిషాన్ కంపెనీ ప్రతివారం ఎఫ్‌పీసీకి బిల్లు చెల్లింపులు చేపట్టేలా చర్యలు తీసుకున్నాం. ఎఫ్‌పీసీ నుంచి నేరుగా వారానికి ఒక్కసారి మామిడి రైతు బ్యాంకు ఖాతాకు జమ చేసేలా చర్యలు తీసుకున్నామని మంత్రి హరీష్‌రావు తెలిపారు.

కరోనాపై ఐక్య పోరాటం

కరోనా అందరి సమస్య.. మనమంతా ఐక్యంగా పోరాడాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట మున్నూరుగడ్డలో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మైనార్టీలకు నిత్యావసర సరుకులను మంత్రి పంపిణీ చేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి రూ. 500ల నగదు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాసం ఉన్న మీరు.. రాష్ట్ర, దేశ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని అల్లాను ప్రార్థించాలని కోరారు. రంజాన్ పండుగ నేపథ్యంలో ఇంట్లోనే నమాజ్ చేసి ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదాయం తగ్గినా, కరోనా నేపథ్యంలో విపత్కర పరిస్థితి ఏర్పడినా పేదలను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని మంత్రి స్పష్టం చేశారు. శరీరంలో రోగ నిరోధక శక్తి పెంచే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనవసరంగా బయట తిరుగుతూ.. ఇంట్లో వారికి కరోనా అంటించొద్దు. కరోనా వైరస్‌ను కట్టడి చేయడంలో తెలంగాణ ప్రభుత్వం విశేషమైన కృషి చేస్తున్నది కాబట్టి ఏ ఒక్కరూ కూడా నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి హరీష్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సూర్యాపేటలో కరోనా కంట్రోల్

-వారంలో ఒక్క కేసూ నమోదు కాలేదు

సూర్యాపేట,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): జిల్లా పరిధిలో గత వారం రోజులుగా ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదు. ఈ మేరకు అధికారులు బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 83 పాజిటివ్ కేసులు నమోదవగా, 75 యాక్టీవ్ కేసులు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. బుధవారం నాడు మరో ఇద్దరు డిశ్చార్జ్ అయినట్లు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 8 మంది డిశ్చార్జ్ అయినట్లు అధికారులు ప్రకటించారు. కాగా, 4551 మంది హోం క్వారంటైన్‌లో ఉన్నట్లు తెలిపారు. కాగా, కొద్ది రోజుల క్రితం సూర్యాపేటలో కరోనా కేసులు ఊహించని రీతిలో పెరగడంతో ప్రజలంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా చూసుకుంటే సూర్యాపేటలో అంతకంతకూ కరోనా కేసులు పెరిగిన తీరు అధికార యంత్రాంగాన్ని కంగారెత్తించింది. ఈ క్రమంలో వెంటనే అప్రమత్తమైన ప్రభుత్వం.. సూర్యాపేటలో కరోనా కట్టడికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. లాక్‌డౌన్ నిబంధనలను పకడ్బందీగా అమలు జరిపింది. కరోనా చైన్ సిస్టమ్‌ను బ్లాక్ చేసింది. దీంతో సూర్యాపేటలో కరోనా వ్యాప్తి దాదాపుగా నిలిచిపోయింది. తాజాగా గడిచిన వారం రోజులుగా ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాకపోవడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయండి

ప్రజాప్రతినిధులు ముందుండి రైతులకు భరోసా ఇవ్వాలి
జిల్లా ప్రతినిధులను ఆదేశించిన మంత్రి హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోళ్లపై రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులకు మంత్రి హరీశ్ రావు సూచించారు. ఒక ప్రజా ప్రతినిధిగా.. ప్రజలకు సేవ చేయడం కంటే ఇంకేం పెద్ద పని లేదని జిల్లా ప్రజాప్రతినిధులకు హరీశ్ రావు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసం నుంచి జిల్లాలో కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం కొనుగోళ్లు, ఉపాధిహామీ పనులు పెంచేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, మండలాల వారీగా ఎంపీపీలు, జెడ్పిటీసీలు, ఏంపీడీఓలు, ఏపీఓలు, పీఏసీఎస్ చైర్మన్లు, పీఏసీఎస్ సీఈఓలు, సివిల్ సప్లయ్ అధికారులు, జిల్లా అడిషనల్ కలెక్టర్ పద్మాకర్, ఇతర జిల్లా అధికారిక సిబ్బంది మొత్తం 108 మందితో మంత్రి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఇప్పటిదాకా 83 వేల 640 క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు చేశామని, రూ.53 కోట్ల 20 లక్షలను రైతులకు చెల్లించామని మంత్రి వెల్లడించారు. లాక్ డౌన్ కారణంగా పనులు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లు, హామాలీలు, నాయి బ్రాహ్మణులు, రజకులకు 24 గంటల్లో ఉపాధి హామీ కార్డులు ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పనులు పెంచాలన్నారు. జిల్లాలో కేవలం 67 వేల మందితో పనులు చేస్తున్నామని తెలిపారు. కూలీల సంఖ్య లక్ష దాటాలని, సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు మంత్రి సూచించారు. జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్, జగదేవ్ పూర్, కొమురవెల్లి, చేర్యాల, మద్దూర్, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, చిన్నకోడూర్ తదితర మండలాల

వారీగా పలువురు ప్రజాప్రతినిధులతో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల పనితీరుపై, అక్కడి క్షేత్ర స్థాయి సమస్యలపై మంత్రి ఆరా తీశారు.

కరోనా కట్టడి అయ్యేవరకు లాక్‌డౌన్ పాటిద్దాం

వివిధ సంస్థల సహకారంతో నిత్యావసరాలు పంపిణీ
మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మహబూబాబాద్,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): ఈ కష్ట కాలంలో నిరుపేదలను ఆదుకుంటూ.. కరోనా వైరస్ కట్టడి అయ్యేదాకా ఓపిక పడదామని, అప్పటి దాకా లాక్‌డౌన్‌ని సంపూర్ణంగా పాటిద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. స్వామి వివేకానంద యువజన సంఘం, మైత్రీ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ప్రైవేట్ హైర్ బస్సుల డ్రైవర్లు, క్లీనర్లు, నిరుపేదలు సుమారు 300మందికి నిత్యావసర సరుకులు మంత్రి పంపిణీ చేశారు. స్విట్జర్లాండ్ ఎన్నారై గందె శ్రీధర్ ఆధ్వర్యంలో మీడియా విలేకరులకు 60 నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. శ్రీవాణీ సోషల్ సర్వీస్ సొసైటీ డాక్టర్ నాగవాణీ ఆధ్వర్యంలో 70 మంది ఆశా

ఉపాధికోసం పట్టణాలకు వలసబాట

లాక్‌డౌన్‌తో బయటపడుతున్న లక్షలాది జనం
పట్టణాల్లో భవన కార్మికులు,హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో సనులు
సర్కార్ నిర్లక్ష్యంతో యువతకు అందని ఉపాధి, ఉద్యోగాలు

న్యూఢిల్లీ,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): కరోనా కారణంగా లక్షలాది మంది వివిధ ప్రాంతాల్లో ఉన్న వ్యవహారం ఇప్పుడు బయటపడింది. ఆయా రాంగాల్లో పనిచేస్తున్న లక్షలాది కార్మికులు లాక్‌డౌన్‌తో కాలినడకన సొంత గ్రామాలు, రాష్ట్రాలకు ఎండలను లెక్క చేయకుండా కాలినడకన బయల ుదేరుతున్న తీరు కంటనీరు పెట్టిస్తోంది. పట్టణాల్లో పనుల కోసం వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాదిగా వచ్చారని ఇప్పుడు చూస్తున్న లెక్కలు చెబుతున్నాయి. అనేకులు ఇప్పుడు షెల్టర్లలో ఉన్నారు. వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వచ్చారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలసపోయాయి. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు ఇప్పుడు లాక్‌డౌన్‌తో మళ్లీ సొంతూర్లకు బయలుదేరారు. ముందస్తు ప్రణాళిక లేకుండా లాక్‌డౌన్ ప్రకటించడంతో వీరు ఎక్కడికక్కడే చిక్కుకు పోయారు. ప్రాణాలు పోయిన ఫర్వాలేదని తెగించి వేలాది మంది వందల కిలోమీటర్లు నడుచుకుంటూ బయలుదేరారు. ఉపాధిహామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక వలసల బెడద పెరిగింది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు,ముంబై, సూరత్ వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా మారుతున్నారు. ఇలా ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్ఎస్టేట్‌గా మారిపోవడంతో అనేకులు తమకు ఉపాధిని వెతుక్కుంటూ పట్టణాలకు వచ్చారు. వీరంతా ఇటీవల రోడ్లపైకి రావడంతో వారి సంఖ్య లక్షల్లో ఉందన్న విషయం వెల్లడయ్యింది. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేస్తున్నారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాథలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. ఊరిలో వృత్తి పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా డబ్బులు కూడబెట్టుకొని ఊరికి తిరిగి రావడం ఆనవాయితీ. ఇంటి పెద్దను ఇంటికి కాపలా పెట్టి కొడుకు, కోడలు పని కోసం పట్టణాలకు వలస పోతున్నారు. ఎక్కువవ ంది గ్రామాల్లో పని దొరక్క పట్టణాలకు వలస వచ్చారు. హోటళ్లు,పెట్రోల్ బంక ుల్లో పనుల కోసం పట్టణాలకు యువకులు వలసబాట పట్టారు. ఇప్పుడు వీరంతా ప్రభుత్వం ఇచ్చిన సడలింపుతో స్వరాష్ట్రాలకు పయనం కానున్నారు. వీరిని ఆదుకోకుంటే నష్టపోయేది దేశమే అని గుర్తించాలి

ఉపాధి కూలీలకు ఎండల భయం

ఎండలతో పోరాడుతూ పనుల్లోకి

హైదరాబాద్,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా ఎండలు రారెత్తిస్తున్నాయి. వడగాలులు ఉధృతంగా వీస్తున్నాయి. వేసవి తీవ్రత, వడగాల్పులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. అయితే బయటకు రాకుండా ప్రభుత్వమే లాక్‌డౌన్ విధించింది. ఈ నేపథ్యంలో ఉపాధి హామీ కార్మికులకు అనుమతి రావడంతో వారంతా ఎండలోనే పనులు చేస్తూ శ్రమను స్వేదంగా చిందిస్తున్నారు. వ్యవసాయ కార్మికులు కూడా ఇప్పుడు పనుల్లో ఉన్నారు. లాక్‌డౌన్ కారణంగా వారికి ఉపాధి లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ప్రత్యేక వసతులేమీ కల్పించడం లేదు. కూలీల రక్షణ చర్యలు తగిన రీతిలో లేవు. ప్రధానంగా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎవరైనా ప్రమాదానికి గురైనా, వేసవి తీవ్రతకు పడిపోయినా ప్రథమ చికిత్స చేసేందుకు తగిన జాగ్రత్తల్లేవు. పంట కాల్వల పనులు ఎక్కువగా చేయిస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాలువల పూడిక తీసే పనులు చేస్తున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున జాగ్రత్తలు తీసుకున్నా లాక్‌డౌన్ కారణంగా వారి గురించి పట్టించుకునే వ్యవస్థ లేకుండ ఆపోయింది. కరోనా భయానికి తోడు ఎండలో వెళ్లి ఎండలో పనులకు రావడం కష్టంగా ఉందని కూలీలు వాపోతున్నారు. అధికారులు ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేయడం కష్టంగా ఉంది. పలుగులతో కాల్వలను తవ్వేందుకు ప్రయత్నించగా చాలా మంది మహిళా కూలీలు చేతులు బొబ్బలు ఎక్కుత ున్నాయి. ఎండ తీవ్రతకు పలుగులు కూడా కాలిపోతున్నాయని మధ్యాహ్నం వీటిని పట్టు కుని తవ్వకాలు నిర్వహించ లేకపోతున్నా మని మహిళా కూలీలు వాపోతున్నారు. మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ అంతంత మాత్రంగానే ఉంది. తాగునీటిని కార్మికులు వారి ఇళ్ల నుంచే తీసుకువెళ్తున్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో విశ్రాంతి కోసం టెంట్లు వేయాలన్న నిబంధనలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వడదెబ్బ తగిలి ఉపాధి కూలి మృతి చెందినా కనీస సౌకర్యాల కల్పన కానరావడం లేదు. వేసవి తీవ్రతకు కూలీలు డీ హైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. ప్రథమ చికిత్సల కోసం మెడికల్ కిట్లు, నీడ లభించేలా వసతి, ఆహార పానియాలను అందించడం తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది. ఉపాధి కూలీల రక్షణ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది : పువ్వాడ

ఖమ్మం,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): రైతులు అధైర్య పడవవద్దని ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ స్పష్టం చేశారు. రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గోడౌన్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని మదుఖాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లోని గోడౌన్ ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మదుఖాన్ షుగర్స్ ఫ్యాక్టరీలో 7 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ సిద్ధంగా ఉందన్నారు. ఏ మండలంలోని మొక్కజొన్నలు ఆయా మండలాల్లోనే నిల్వ ఉంచేందుకు జిన్నింగ్ మిల్లులను పరిశీలించామన్నారు. 2 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలు లక్ష్యంగా పెట్టుకుంటే అదనంగా మరో లక్ష మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సీజన్ లో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందనుకుంటే అదనంగా 3.5 లక్షల వచ్చిందన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు ఇప్పటికే రూ. 80 కోట్లు చెల్లించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీచుకుంటున్నామన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు మంత్రి పువ్వాడ అజయ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలక్టర్ ఆర్వీ కర్ణన్, జడ్పీ చైర్మన్ లింగాల కకమల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణికి ఆయువుపట్టు కార్మికులే

కరోనా కట్టడిలోనూ స్వేదం చిందిస్తున్న వైనం
పారిశుద్య కార్మికులదీ విడదీయరాని పాత్ర
వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది

కరీంనగర్,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. అయితే ఇప్పుడు ఈ రెండు రంగాల్లో కార్మికులు ఇంటికే పరిమితం అయ్యారు. ఇందులో సింగరేణిలో కొంత మేర పనులు సాగుతున్నాయి. బొగ్గు ఉత్పత్తిలో పాల్గొంటున్నారు. దీంతో విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం లేకుండా బావుల్లో పనిచేస్తున్నారు. అలాగే విద్యుత్ సంస్థల్లో కూడా కార్మికులు నిరంతర సేవలు అందిస్తున్నారు. వారి సేవలు సదా స్మరణీయం. అలాగే పారిశుద్య కార్మికులు కూడా నిరంతరాయంగా పనిచేస్తున్నారు. ప్రధానంగా కార్మికులకు వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. మురికిని వదిలించే క్రమంలో వారి సేవలు నిరుపమానం. వారిని సన్మానించడం కాకుండా వారి ఆరోగ్యంపై ప్రభుత్వాలు శ్రద్ధ పెట్టాలి. ఇక సింగరేణి బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి కార్మికుఉల బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచు తామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్తాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబ ావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ ఇప్పుడు వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి.కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని ముఖ్యమంత్రి ఎలాగూ హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించు కోవాలని డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాల ను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయవనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. ప్రపంచ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది.

చంద్రబాబు నీచ రాజకీయాలు మానాలు

మంత్రి అవంతి శ్రీనివాస్

విశాఖపట్నం,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): జనం పేరిట చందాలు వసూలు చేసే ఖర్మ వైఎస్సార్‌సీపీకి లేదని మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లోని ఇంట్లో ఉండి వైఎస్సార్‌సీపీ నేతలపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు కష్టాల్లో ఉన్న వేళ పలువురు దాతలు సీఎం సహాయ నిధికి, కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ పేరిట చెక్కులు ఇస్తుంటే.. ఆ విషయాన్ని కూడా తెలుసుకోకుండా టీడీపీ నేతలు నీచ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. 63 ఏళ్ల వయసులో ఎంపీ విజయసాయిరెడ్డి రక్తదానం చేస్తే.. చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లో ఉండి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కరోనా కష్ట సమయంలో హెరిటేజ్, ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజలకు ఏమి ఇచ్చిందని నిలదీశారు. ప్రజల కోసం చంద్రబాబు నాయుడు ఏపీకి రావచ్చు కదా.. క్వారంటయిన్ అంటే భయమెందుకు అని ప్రశ్నించారు. షెల్టర్ హోమ్‌లో సదుపాయాలు పరిశీలిస్తే క్వారంటైన్ సెంటర్‌కి వెళ్లామని టీడీపీ ఎమ్మెల్యేలు చెప్పడం దారుణం అన్నారు.

మహాకవి శ్రీశ్రీకి సిఎం జగన్ నివాళి

అమరావతి,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): 'విశ్వవేదికపై తెలుగు కవిత కీర్తిపతాకను ఎగురవేసిన మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా యానకు సిఎం వైఎస్ జగన్ నివాళి అర్పించారు. కవిత్వానికి ఉండే శక్తి ప్రపంచాన్ని కదిలించగలదని, సమాజ హితానికి తోడ్పడగలదని శ్రీశ్రీ తన అభ్యుదయ రచనల ద్వారా చాటిచెప్పారు. ఆయన రచనలు తరతరాలకూ స్ఫూర్తినిరగిలించే దివిటీలుగా నిత్యం వెలుగుతూనే ఉంటాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నేడు మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా సీఎం జగన్ ఈ మేరకు ట్వీట్ చేశారు. అలాగే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కూడా శ్రీశ్రీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నారు.

కరోనా మృతులను అంటరానివారిగా చూడొద్దు

అంతిమ సంస్కారాలు అడ్డుకుంటే కఠిన చర్యలు
డీజీపీ గౌతం సవాంగ్‌కు సిఎం జగన్ ఆదేశం

అమరావతి,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ సోకిన వారిని అంటరాని వాళ్లుగా చూడటం సరికాదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కరోనా బారిన పడి మరణించిన వారి అంతిమ సంస్కారాలు అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ గౌతం సవాంగ్‌ను ఆదేశించారు. కోవిడ్-19 నివారణ చర్యలపై సీఎం జగన్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లాలో కరోనా సోకిన వ్యక్తి అంత్యక్రియలను అడ్డుకోవడంపై సమావేశంలో చర్చకు వచ్చింది. ఈ ఘటన అమానవీయ ంమని.. అలాంటి పరిస్థితుల్లో ఉన్న వారిపై ఆప్యాయత, సానుభూతి చూపించాల్సింది పోయి వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మన వాళ్లు ఉంటే ఎలా స్పందిస్తామో.. ఇతరులు ఉన్నప్పుడు కూడా అలాగే స్పందించాలని కోరారు. కరోనా వస్తే భయానకమనో, అది సోకినవారిని అంటరాని వారుగానో చూడవద్దన్నారు. వైరస్ సోకితే సరైన చికిత్స, మందులు తీసుకుంటే నయమైపోతుంది. రాష్ట్రం, దేశం.. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది డిశ్చార్జి అవుతున్నారు. నయం అయితేనే కదా... వాళ్లు డిశ్చార్జి అయ్యేది?. కాబట్టి తప్పుడు ప్రచారాలు చేసి లేనిదాన్ని సృష్టించే ప్రయత్నం చేయొద్దు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిపైనే వైరస్ అధిక ప్రభావం చూపుతుంది. కాబట్టి సరైన జాగ్రత్తలు పాటిస్తూ.. చికిత్స తీసుకుంటే మహమ్మారిని కట్టడి చేయవచ్చు. దేశవ్యాప్తంగా మోర్టాలిటీ రేటు 3.26 శాతంగా ఉందంటే.. మిగతా వాళ్లు కోలుకుంటున్నట్లే కదా? కరోనా ఎవరికైనా సోకవచ్చు. అంతిమ సంస్కారాలు అడ్డుకున్న వారికి ఇలాంటి పరిస్థితితే రావొచ్చు. దయచేసి ఎదుటి వారి పట్ల సానుభూతి చూపండని ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్షలో మంత్రి అవంతి శ్రీనివాస్, సిఎస్ నీలంసాహ్ని,డిజిపి గౌతం సవాంగ్, పూనం మాలకొండయ్య, సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా ఆస్ట్రేలియాలోని లాట్రోబ్ విశ్వవిద్యాలయం

హైదరాబాద్, ఎప్రిల్, 30: ఆస్ట్రేలియా దేశం విక్టోరియాలోని మల్టీ - క్యాంపస్ విశ్వవిద్యాలయం లా ట్రోబ్ విశ్వవిద్యాలయం ప్రస్తుత కోవిడ్ -19 అత్యవసర పరిస్థితుల్లో తన విద్యార్థులకు 60 కోట్ల రూపాయలు పంపిణీ చేసిందని లా ట్రోబ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అండ్ అధ్యక్షుడు జాన్ దేవర్ ఏవో తెలిపారు. ఇది లా ట్రోబ్ సాధారణ స్కాలర్‌షిప్‌లకు అదనం అన్నారు. విద్యార్థుల కోసం మరింత సరళమైన ఆన్‌లైన్ అధ్యయనాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను ఉత్తమంగా అందించాలనే దానిపై సరైన నిర్ణయాలు తీసుకున్నారని నిర్ధారించడానికి బోధనా కార్యకలాపాలను 'పాజ్' చేసిన మొదటి ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాలలో లా ట్రోబ్ ఒకటని వివరించారు. మొదటి దశ కోర్సులు, స్టూడెంట్ సర్వీసులను ఆన్‌లైన్‌లోకి మళ్లించామన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకు హాజరుకావడం అధ్యయనాలను కొనసాగించవచ్చన్నారు.

లా ట్రోబ్ సెమిస్టర్లతో పాటు నిబంధనలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి టెర్మ్ ఆరు వారాల నిడివి ఉంటుందని తెలిపారు. దీని అర్థం విద్యార్థులు ఆరు వారాల వ్యవధిలో రెండు సబ్జెక్టులతో తమ అధ్యయనాన్ని ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. ఇది అవసరమైన విద్యార్థులకు అత్యంత సౌలభ్యాన్ని అందిస్తుందన్నారు. ఇది విశ్వవిద్యాలయంలో అధ్యయనానికి సజావుగా ప్రవేశించడానికి ఉత్తమ అవకాశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ డిగ్రీని సమయానికి పూర్తి చేయడానికి ట్రాక్‌లో ఉండటానికి సహాయపడుతుందన్నారు. బిజినెస్, ఇంజనీరింగ్, మ్యాథమెటికల్ సైన్సెస్, పబ్లిక్ హెల్త్ మరియు బయోటెక్నాలజీ కోర్సులు ఈ సంవత్సరం ఆన్‌లైన్‌లో అందించ నున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు సంపూర్ణ ప్రాధాన్యత ఇస్తుదన ్నారు. ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న విషయాలు టెర్మ్ ముగిసే వరకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.విద్యార్థులకు మద్దతుగా లా ట్రోబ్ స్కాలర్‌షిప్‌ల యొక్క కొత్త సూట్‌ను ప్రారంభించిందని తెలిపారు. ఇప్పటికే ఉన్న స్కాలర్‌షిప్‌ల కోసం అర్హత ప్రమాణాలను విస్తరించిందన్నారు. ఈ స్కాలర్‌షిప్‌లు ప్రోగ్రామ్ మొత్తం ట్యూషన్ ఫీజులో 30 శాతం వరకు ఉంటాయన్నారు. https://www.latrobe.edu.au/international/fees-and-scholarships గ్లోబల్ వైరస్ కారణంగా విశ్వ విద్యాలయం తన విద్యార్థులు ఎదుర్కొ టున్న కష్టాలను, సవాళ్లను గుర్తించిందని తెలిపారు. ఈ సంక్షోభం అంతర్జాతీయ విద్యార్థులలో తీవ్రంగా ఉందన్నారు. ఈ వారం విడుదల చేసిన తాజా టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంపాక్ట్ ర్యాంకింగ్స్, ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎస్డిజి) కు మొత్తం సహకారం అందించినందుకు లా ట్రోబ్ ప్రపంచంలో నాల్గవ, ఆస్ట్రేలియాలో మూడవ, విక్టోరియాలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. లింగ సమానత్వంలో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉందన్నారు.

కోలుకున్న ఎస్ఐ హర్జీత్ సింగ్

పాటియాలా,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): పాటియాలా సబ్జిమండి దాడి ఘటనలో గాయపడిన ఎస్ఐ హర్జీత్ సింగ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జై ఇంటికి చేరుకున్నారు.

ఏప్రి ల్ 12 న జరిగిన దాడిలో చేయి తెగిన పడిన ఎస్ఐ హర్జీత్ సింగ్ కు చండీగఢ్ లోని పీజీఐఎంఈఆర్ ఆస్పత్రిలో వైద్యులు సుమారు 7 గంటల పాటు కష్టపడి విజయ వంతంగా చికిత్స పూర్తి చేసిన విషయం తెలిసిందే.

చేయి రీప్లాంటేషన్ పూర్తయ్యాక.. ఆస్పత్రిలో కోలుకున్న తర్వాత పాటియాలా లోని తన ఇంటికి వచ్చారు. విపత్కర పరిస్థితుల్లో తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించిన హర్జీత్ సింగ్ కు సబ్ ఇన్ స్పెక్టర్ గా పదోన్నతి కల్పిస్తున్నట్లు డీజీపీ దినకర్ గుప్తా వెల్లడించిన విషయం తెలిసిందే.

ధాన్యం కొనుగోళ్లలో పీఏసి ఛైర్మన్లదే బాధ్యత: మంత్రి వేముల

హైదరాబాద్,ఏప్రిల్29(ఆర్ఎన్ఎ): వరి ధాన్యం కొనుగోలుపై పీఏసీ ఛైర్మన్లతో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం. రైతుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. పీఏసీ ఛైర్మన్లు కథానాయకుని పాత్ర పోషించాలన్నారు. గ్రామాల్లో స్థానిక హమాలీలను తయారు చేసుకోవాలి.

ఉమ్మినందుకు 500.. మాస్కు ధరించనందుకు 100 జరిమానా

బెంగళూరు, ఏప్రిల్30 : కరోనా వైరస్‌ను కట్టడి చేసేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్న విషయం విదితమే. బహిరంగంగా ఉమ్మితే జరిమానా విధిస్తామని కూడా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కార్పొరేషన్లు హెచ్చరించాయి. కానీ ప్రజలు మాత్రం పెడచెవిన పెడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోవడం లేదు.

కర్ణాటకలోని శిమోగా సిటీ కార్పొరేషన్ అధికారులు మాత్రం కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మణి అనే వ్యక్తి మాస్కు ధరించకుండా బయటకు వచ్చాడు. అంతే కాదు బహిరంగ ప్రదేశంలో ఉమ్మేశాడు. దీంతో అతనికి ఉమ్మినందుకు రూ. 500, మాస్కు ధరించనందుకు రూ. 100 జరిమానా విధించారు.

మధిర నియోజకవర్గంలో భట్టి పర్యటన

-కరోనా జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన

ఖమ్మం,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): జిల్లాలోని మధిర నియోజకవర్గాన్ని కరోనా రహితంగా మార్చేందుకు స్థానిక ఎమ్మెల్యే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అందులో భాగంగా ప్రతి ప్లలెకు, ప్రతిగడపకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం ముదిగొండ మండలం ఎడవల్లి గ్రామంలో పర్యటించిన ఆయన.. స్థానికంగా ఉన్న వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శిం చారు. ఈ సమయంలో పలువురు రైతులు వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలోని సమస్యలను భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చారు. లారీలు లేకపోవడంతో మొక్కజొన్నలు, ధాన్యం అక్కడి ఉండి పోయిందని వర్షం వస్తే తీవ్రంగా నష్టపోతామని వారు భట్టివి వివరించారు. దీనికి స్పందించిన భట్టి విక్రమార్క.. కొనుగోలు చేసిన ధాన్యం, మొక్కజొన్నలను వెంటనే తరలించేందుకు లారీలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతేకాక రైతులకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లుతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఎడవల్లి గ్రామంలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో హమాలీలు, కూలీలకు మాస్కులు, శానిటైజర్లను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరోనాపై వారికి అవగాహన కల్పించారు. ముదిగొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో పండ్లు, కూరగాయల అమ్మకం దార్లకు, పోలీసులు, వాలంటీర్లకు మాస్కులు, శానిటైజర్లు అందజేశారు.

బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఎమ్ఎఫ్ఐల ద్వారా ఎమ్ఎస్ఎమ్ఇలకు ద్రవ్య లభ్యత ప్రకటించిన సిడ్‌బి

హైదరాబాద్, ఎప్రిల్, 30: సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల కు ప్రచారం, ఆర్థిక అండ మరియు అభివృద్ధి అందించే కీలక ఆర్థిక సంస్థగా ఉన్న భారత చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ ఇప్పుడొక ప్రత్యేక ద్రవ్య పథకం ప్రారంభించింది. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల (ఎస్‌బిలు)తో సహా ఇతర బ్యాంకులు, ఫిన్‌టెక్ఎన్‌బిఎఫ్‌సిలతో సహా నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు మరియు మైక్రోఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్లు (ఎస్ఎఫ్‌బిలు) ద్వారా సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల (ఎమ్ఎస్ఎమ్ఇ)కు ద్రవ్య లభ్యత అందుబాటులో ఉంచడం కోసం ఈ పథకం ప్రారంభించింది. కార్యకలాపాల కొనసాగింపు ఓఓఇలకు కొనసాగింపు రుణాలు అందుబాటులో ఉండేందుకు వీలుగా బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సి, ఎమ్ఎఫ్ఐలకు టెర్మ్ లోన్ల రూపంలో ఈ పథకం ద్వారా ఆర్థిక మద్దతు అందిస్తారు. ఈ రుణాల కాల వ్యవధి 90 రోజులగా ఉంటుంది.

సిడ్‌బి ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ "కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఏర్పడిన సంక్షోభ సమయంలో ఎమ్ఎఫ్ఐ ల మనుగడ కోసం సాయపడేందుకు మ